6 . 02. 2026
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 242 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## సౌత్ ఇండియా బీజేపీ శిక్షణ తరగతుల ఇంచార్జ్ గా కాసం వెంకటేశ్వర్లు యాదవ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**



తెలంగాణ బీజేపీ నేతకు కీలక బాధ్యతలు..సౌత్ ఇండియా బీజేపీ శిక్షణ తరగతుల ఇంచార్జ్ గా కాసం వెంకటేశ్వర్లు యాదవ్ తెలంగాణ , తమిళనాడు, కర్ణాటక , కేరళ, ఆంధ్రప్రదేశ్ పాండిచ్చేరి, లక్షదీప్ లలో బీజేపీ కార్యకర్తలకి శిక్షణ తరగతులు, మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నేతలకు కాసం వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు, ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పని చేస్తున్న కాసం వెంకటేశ్వర్లు యాదవ్



# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి




**నిజామాబాద్,ఫిబ్రవరి6 వెలుతురు:**
నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు.



## రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

- పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు.. ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?
- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే..
- ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు

**పాల్వంచ వెలుతురు ఫిబ్రవరి 06:**
"ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు.




## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

### పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ

### మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 వెలుతురు:**
తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

- మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి6 వెలుతురు:**
హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు,






## చెప్పుల దొంగకు ఎందుకు ఓట్లేయాలి?

- బజార్ల అప్పు కూడా పుట్టని వ్యక్తిని నమ్ముకుంటే ఏం లాభం?
- నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? ఎట్లా అభివృద్ధి చేస్తారు?
- బీఆర్ఎస్ పాలనలో దోపిడీలు, కబ్జాలు తప్ప ప్రజలకు చేసిందేమిటి?
- పొరపాటున ఆ పార్టీలను గెలిపిస్తే... కేంద్ర నిధులను దారి మళ్లిస్తారు
- అభివృద్ధి పూర్తిగా కుంటుపడే ప్రమాదం
- కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తోంది బీజేపీయే
- బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే...వరదలా నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది
- గంగుల, వినోద్ రావు ముఖాలే మోదీకి తెల్వదు... వాళ్లను చూసి నిధులిస్తారా?
- కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో సీఎంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్...



## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

- పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

**హైదరాబాద్,ఫిబ్రవరి6 వెలుతురు:**
తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ

## భూములపై రైతులకే హక్కులు కల్పించాం

- ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం
- క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు
- లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు
- ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం

### కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు

**కర్నూలు,ఫిబ్రవరి6 వెలుతురు:**
భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం




## వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్

- బడ్జెట్‌పై ఏర్పాటైన కార్యక్రమంలో ప్రహ్లాద్ జోషి



## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

### కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు



# చెప్పుల దొంగకు ఎందుకు ఓట్లేయాలి?

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 06:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పులెత్తుకుపోయే దొంగ, ఆయనను ఎవరూ నమ్మడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "ఇది నామాట కాదు. రేవంత్ రెడ్డే చెప్పారు. 'నాకు బజార్ల అప్పు పుట్టడం లేదు. నన్ను ఎవరూ నమ్మడం లేదు. ఢిల్లీకి పోతే చెప్పులు ఎత్తుకుపోయే దొంగలా చూస్తున్నారు' అని ఆయనే చెప్పారు. మరి అట్లాంటి చెప్పుల దొంగకు మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు ఓట్లేయాలి? బజార్ల అప్పు కూడా పుట్టని వ్యక్తిని నమ్ముకుని ఏం లాభం? నిధులు ఎక్కడి నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారు?"అని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చ కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు వస్తే 10 ఏళ్ల పాలనలో ప్రజలను దోచుకుతిన్నారు. ఎందుకు ఓటేయాలంటూ ప్రశ్నించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు దుర్శేడ్, గోపాల్ పూర్, సప్తగిరి కాలనీ ఉస్మానీ అసోసియేట్స్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 4, 5, 44, 45, 13వ డివిజన్ల బీజేపీ అభ్యర్థులు భూపతి రవీందర్, చిందెం హారిక, బండి తార, గడప విజయలక్ష్మీ, రెడ్డవేణ లావణ్యలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్ ప్రసంగిస్తూ సీఎంతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. బీఆర్ఎసోళ్లు 10 ఏళ్లలో చేసిందేమీ లేదు. కబ్జాలు, దోపిడీలు చేసి జైలుకు పోయారు. ఇప్పుడొచ్చి ఓట్లు అడుగుతుంటే వేద్దామా? మళ్లీ గెలిస్తే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? కేంద్రం నిధులిచ్చినా దారి మళ్లించి దోచుకోకుండా ఉంటారా?...ఆలోచించండి. బండి సంజయ్ ఏం తీసుకొచ్చారు? మేమే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చామని మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతున్నారు. నేనడుగుతున్నా...మోదీకి కమలాకర్, వినోద్ కుమార్ ముఖం తెలుసా? వాళ్లను గుర్తు పడతారా?... వాళ్లు అడిగితే మోదీ ఎందుకు పైసలు ఇస్తారు? కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. కరీంనగర్ కు రూ.1500 కోట్ల నిధులు మోదీ ఇచ్చారు. ఈ మధ్య ఢిల్లీ పోయినప్పుడు మోదీ నాతో చెప్పారు 'బండి... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసి గెలిపించమను. మరిన్ని నిధులు ఇస్తా. అభివృద్ధి చేస్తా"అని అన్నారు. కరీంనగర్ కు మేయర్ పీఠంవ అప్పగిస్తే వరదలా నిధులను తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా. పొరపాటున కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపిస్తే ఇంటి పన్నులు పెంచుతారు. నల్లా ఛార్జీలు పెంచుతారు. కరెంట్ ఛార్జీల పెంపు ఖాయం. అదే బీజేపీకి ఓట్లేస్తే మున్సిపాలిటీల్లో ఏ ఒక్క పన్ను పెంచకుండా కేంద్రం నుండే నిధులు తీసుకొచ్చి కరీంనగర్ కు మరింత అభివృద్ధి చేస్తా. మొన్ననే కేంద్రం కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్లు ఇచ్చింది. ఇంటింటికీ నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో కేంద్రం నుండి రూ.134 కోట్లు తీసుకొచ్చిన. ఆ డబ్బులతో కరీంనగర్ ను మరింత అభివృద్ధి చేస్తా. నిరంతరాయంగా ఇంటింటికీ నీళ్లు ఇస్తా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లేస్తే ఆ నిధులను దారి మళ్లిస్తారు. అభివృద్ధి కుంటుపడుతుంది. ఆలోచించి బీజేపీని ఆశీర్వదించాలని కోరుతున్నా.

# రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు.

కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా?

"రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను.

పదేళ్ల అన్యాయానికి చరమగీతం పాడుదాం

"పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."

మాయ మాటలకి కాలం చెల్లింది

"రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్

**హైదరాబాద్,ఫిబ్రవరి6 :**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047వరకు వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.. తాజాగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే భారత్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు.. ఏఐ జనరేషన్ నడుస్తున్న పరిస్థితుల్లో కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నామని స్పష్టం చేశారు.. స్వాతంత్య్రం సిద్ధించాక కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పరిపాలించింది.. ప్రపంచంలోనే భారత్ మూడోవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.. ఇది భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకుని రూపొందించిన బడ్జెట్ అని.. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని చెప్పారు.. కొంత మంది వ్యక్తులు బడ్జెట్ ను విమర్శిస్తున్నారని.. తెలంగాణకు ఏమీ ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.. 5 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు ఇచ్చామని చెప్పారు..పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.. ఆత్మ నిర్భర భారత్ కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లు ఆధునికీకరించాం.. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో.. మూడు హైదరాబాద్ కే కేంద్రం ఇచ్చింది.. కొన్ని పార్టీల నాయకులు తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. తెలంగాణ ప్రజల పట్ల మోడీకి ప్రేమ ఉంది.. మోడీపైన తెలంగాణ ప్రజలకు ప్రేమ ఉంది.. వీబీ జీ రామ్ జీ వల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేశారని తప్పుడు ప్రచారం చేశారు.. వీబీ జీ రామ్ జీకి బ్జడెట్లో గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ÷–రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఎఎ÷ మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ÷÷–లఓల్గ÷వర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ÷÷–లఓల్గ÷వర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమిని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ఎ÷–లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు. పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశరలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

కలుగొట్లలో 'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు. జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు.మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేప్లలె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు.ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు. 91 వేల మంది రైతులకు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర సెంట్ స్థలం కోసం కుటుంబంలో తగాదాలు వస్తున్నాయని చెప్పారు. రతనాల సీమ అయిన రాయలసీమ రాళ్ళ సీమగా మారిందని.. అందుకే అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పించారని వివరించారు. రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతే.. చెన్నైకి ఎన్టీఆర్ నీరు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు – నగరి ప్రాజెక్ట్‌లు అన్న ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. అనంతపురంను ఉద్యానవనంగా మారుస్తున్నామని చెప్పారు. రాయలసీమలో ప్రస్తుతం అత్యధికంగా పంటలు పండించేలా నీరు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో సైతం కరెంట్ ఛార్జీలు పెంచమని చెప్పారు. తాను సీమ బిడ్డనేనని.. అన్న ఎన్టీఆర్ సైతం సీమ బిడ్డేనన్నారు. వైఎస్ జగన్ ఇప్పుడు వచ్చి రాయలసీమ అంటున్నారని పేర్కొన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పోలవరానికి శనీశ్వరుడిలా అడ్డు తగిలారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. గోదావరి పట్టిసీమ పెట్టి.. కృష్ణా డెల్టాకు ఇచ్చే100 టీఎంసీల నీరు రాయలసీమకు మళ్లించి ఆ ప్రాంతంలో కరువును తొలగించామన్నారు.కరువు జిల్లాల్లో కియా కార్లు పరుగెత్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలా సీమను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచానికి రాయలసీమ హార్టికల్చర్ అవుతుందని అభివర్ణించారు. నగదు కోసం.. కమీషన్‌లకు కక్కుర్తి పడి ఎన్‌జీటీ అనుమతి లేని ప్రాజెక్ట్ తెచ్చి.. తనపై బురద జల్లాలని చూశారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగభద్ర (టీబీ) డ్యాం నీళ్లు కర్నూలు జిల్లా ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీఎస్ పూర్తి చేసి.. గుండ్రేవుల కోసం పక్క రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించి నిర్మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్ట్ తానే ప్రారంభించి.. పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టూ తీవ్రవాదులు ఉండే సమయంలో.. ఆ నగరాన్ని తాను అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వారికి తాను అడ్డు తగులుతున్నానని తిరుపతిలో తనపై దాడికి దిగారని.. కానీ ఆ వెంకటేశ్వర స్వామి తనను కాపాడారన్నారు. బల ప్రదర్శన అనేది ఎన్నికలలో చూపించుకోవాలని.. మిగతా సమయంలో ప్రజా సేవ చేయాలన్నారు. రాజకీయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తాట తీస్తానని వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు హెచ్చరించారు. 1995లో ఉమ్మడి ఏపీ సీఎంగా తాను ఉన్నానని.. కాబట్టే ఇప్పుడు హైదరాబాద్ ,సైబరాబాద్ నగరాలు ఉన్నాయని తెలిపారు. తాను చిత్రగుప్తుడిలా అన్ని రాసుకుంటూ ఉంటానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. సీబీఐ, సిట్ ఏమీ లేదని చెప్పారని అంటున్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్‌డీడీబీ నివేదిక వెల్లడించింది. బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా చేశారు. శ్రీశైలంలో కూడా రసాయనాలతో ప్రసాదం కల్తీ చేశారు. నేను సీఎం అయ్యాక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించాం. తితిదే ఈవోను మార్చి మంచి ఆఫీసర్‌ను తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే లడ్డూలో చాలా వ్యత్యాసం ఉందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఫరూక్, టిజి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది.

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

**హైదరాబాద్,ఫిబ్రవరి6 వెలుతురు:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి. ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

## 2,325 ఎస్జీటీ పోస్టుల రద్దు.. 2,064 కొత్త పోస్టుల క్రియేషన్



**వెలుతురు హైదరాబాద్ ఫిబ్రవరి 06:** 2,325 ఎస్జీటీ పోస్టుల రద్దు.. 2,064 కొత్త పోస్టుల క్రియేషన్! ప్రభుత్వ పాఠశాలల్లో 2,325 ఎస్జీటీ పోస్టులను రద్దు చేసి, వాటి స్థానంలో 2,064 కొత్త పోస్టులను సృష్టించాలని తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. హైస్కూళ్లలో హెడ్మాస్టర్లు, పీఈటీ పోస్టుల అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఈ ప్రతిపాదనల ప్రకారం, ఒక్కో హెడ్మాస్టర్ పోస్టుకు రెండు ఎస్జీటీ పోస్టులను, ఒక్కో పీఈటీ పోస్టుకు ఒక ఎస్జీటీ పోస్టును రద్దు చేస్తారని విశ్లేషకులు అంటున్నారు. ఈ ప్రతిపాదనలపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## మాజీ వైసీపీ ఎంపీ నందిగం సురేష్ పై సొంత మేనల్లుల్లె తిరుగుబాటు



**బాపట్ల వెలుతురు ఫిబ్రవరి 06:**
బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై ఆయన మాజీ అనుచరులు తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనతో సన్నిహితంగా ఉండి, తన పేరుతో లబ్ధి పొందినవారే ఇప్పుడు తనను మోసం చేశారని సురేష్ వాపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో, నందిగం సురేష్ మరియు బేతపూడి రాజేంద్రల మధ్య సోషల్ మీడియా వార్ మొదలైంది. రాజేంద్ర, నందిగంపై అక్రమ కేసులు పెట్టించడం, పదవులు ఇప్పిస్తానని చెప్పి వాడుకోవడం, మూడు రాజధానుల పేరుతో డబ్బులు నొక్కేశారని ఆరోపణలు చేశారు.


# 2026-27 కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి మొండిచేయి



**బోగ జగదీష్**
టిపిసిసి నాయకులు

*కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మరోసారి నిరాశ ఎదురైంది. రాజకీయాలకు అతీతంగా బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన కేంద్రం వివక్ష చూపించడం దురదృష్టకరం. తెలంగాణ రాష్ట్రంపై మొదటి నుండి పక్షపాత ధోరణి చూపిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం మరోసారి బడ్జెట్‌లోనూ అన్యాయం చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి ప్రవేశపెట్టిన రూ. **53,47,315** కోట్ల బడ్జెట్, దేశ సమగ్ర అభివృద్ధికి కాకుండా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా, తెలంగాణపై మొదటి నుంచి పక్షపాత ధోరణి చూపిస్తున్న మోదీ ప్రభుత్వం మరోసారి ఈ బడ్జెట్‌లో అన్యాయం చేసింది.*

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విన్నపాలు చేశారు. హైదరాబాద్ చుట్టూ 350 కి.మీ. ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టుకు రూ. 34,367.62 కోట్లు, రేడియల్ రోడ్లకు రూ. 45,000 కోట్లు, మెట్రో రైల్‌కు రూ. 44,028 కోట్లు, గోదావరి-మూసీ అనుసంధానానికి రూ. 6,000 కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్‌కు రూ. 17,212.69 కోట్లు, ఆంధ్ర బందర్ నుంచి హైదరాబాద్ వరకు డ్రైపోర్టు గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూ. 17,000 కోట్లు ఇలా పంపిన ప్రతిపాదనలను కేంద్రం బుట్టదాఖలు చేసింది. రాష్ట్రంలో విమానాశ్రయాల నిర్మాణాలు, ఐఐటీ, ఐఐఎం ఊసులు, బయ్యారం స్టీల్ ప్లాంట్ వంటి విభజన చట్ట హామీలు అన్నీ విస్మరించారు. ఈ బడ్జెట్‌లో ఆర్‌ఆర్‌ఆర్, మెట్రో, మూసీ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. బయో-ఫార్మా, సెమీకండక్టర్ రంగాల్లో తెలంగాణ హబ్‌గా ఎదగాలని కోరినా, ఫార్మా సిటీకి రూ. 1,500 కోట్లు కేటాయించినా రాష్ట్ర ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకోలేదు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణలో ముందున్న తెలంగాణ, దేశ జీడీపీలో 5.01 శాతం వాటా కలిగి ఉంది. ఈ లెక్క ప్రకారం కేంద్రం నుంచి రూ. 3.76 లక్షల కోట్లు దక్కాల్సి ఉన్నా, గత ఐదేళ్లలో రూ. 1.84 లక్షల కోట్లు (2.45 శాతం) మాత్రమే వచ్చాయి. ఫలితంగా రూ. 1.92 లక్షల కోట్లు నష్టం. లోక్‌సభలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపిన గణాంకాల ప్రకారం, గత ఆరు సంవత్సరాల్లో తెలంగాణ నుంచి రూ. 4,35,920 కోట్లు వసూలైతే, కేంద్రం రూ. 3,76,175.19 కోట్లు మాత్రమే ఇచ్చింది 86.29 శాతం మాత్రమే. ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీలో రాష్ట్రం దేశవ్యాప్తంగా 3.87 శాతం (రూ. 4.32 లక్షల కోట్లు) సేకరించి, తిరిగి 2.45 శాతం మాత్రమే పొందుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 22,782 కోట్లు రావాలని అంచనా అయినా, 10 నెలల్లో రూ. 4,000 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇదంతా రాజకీయ కక్ష ధోరణికి నిదర్శనంగా చెప్పవచ్చు. తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా, వారు రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోవడం లేదు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం ప్రత్యేక వివక్ష చూపుతోంది. ఉత్తరాది రాష్ట్రాలకు పెద్దపీట వేస్తూ, పన్నులు ఎక్కువ చెల్లించే దక్షిణ రాష్ట్రాలను విస్మరిస్తోంది . 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం దక్షిణ రాష్ట్రాలు 32.77 శాతం పన్నులు చెల్లిస్తున్నా, 37.92 శాతం వాటా పొందాలి. కానీ కేంద్రం దీన్ని అమలు చేయడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంతో 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారాలని ప్రణాళికలు రూపొందిస్తోంది. 2024-26లో దావోస్ సమ్మిట్లు, 2025 డిసెంబర్ హైదరాబాద్ గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించారు. ఐటీ ఎగుమతుల్లో దేశంలో మొదటి స్థానం, జీఎస్టీ సేకరణలో 3వ స్థానం లో ఉన్న రాష్ట్రం కేంద్ర సహకారం లేకుండా ముందుకు సాగుతోంది. కానీ కేంద్రం 'వికసిత్ భారత్' ప్రచారం చేస్తూ దక్షిణాది రాష్ట్రాలను విస్మరిస్తోంది. కేంద్ర బడ్జెట్ దేశవ్యాప్తంగా నిరాశపరిచింది. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన కొన్ని నిమిషాల్లోనే సెన్సెక్స్ 1,200 పాయింట్లు పడిపోయింది. ఆదాయపు పన్ను మార్పులు లేవు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక నిధులు లేవు. ఉత్పాదకత వృద్ధి యూపీఏ కాలంలో 7.5 శాతం నుంచి 3.5 శాతానికి, తయారీ రంగం 7.4 నుంచి 3.54 శాతానికి పడిపోయింది. రూపాయి విలువ 92కు పడినా చర్యలు లేవు. 'వికసిత్ భారత్'కు అన్ని రాష్ట్రాల సమాన అభివృద్ధి అవసరం. రాజకీయ కక్షతో తెలంగాణకు అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని రాష్ట్ర ప్రజలు క్షమించరు. అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఈ వివక్షను ఎండగట్టాలి. తగిన సమయంలో ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయం.



## కొత్త రేషన్ కార్డ్ నిబంధనలు 2026
## కొత్త నిబంధనలు - ముఖ్యాంశాలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (PMGKAY) కింద ఉచిత రేషన్ సౌకర్యాన్ని కొనసాగిస్తూనే, లబ్ధిదారుల గుర్తింపు కోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది: 100% డిజిటలైజేషన్: దేశవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డులన్నీ 100% డిజిటలైజ్ చేయబడ్డాయి. వీటిలో 99% పైగా కార్డులు ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానమయ్యాయి.

e-KYC తప్పనిసరి:
రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడూ తప్పనిసరిగా e-KYC పూర్తి చేయాలి. ఇలా చేయని పక్షంలో, ఆ సభ్యుని పేరును కార్డు నుండి తొలగించే అవకాశం ఉంది.

వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ (ONORC):
వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా రేషన్ పొందేలా ఈ సదుపాయాన్ని మరింత బలోపేతం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు 200 కోట్లకు పైగా పోర్టబిలిటీ లావాదేవీలు నమోదయ్యాయి. స్మార్ట్ రేషన్ కార్డులు: ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పాత కార్డుల స్థానంలో ఉచితంగా కొత్త 'స్మార్ట్ రేషన్ కార్డుల'ను పంపిణీ చేసే ప్రక్రియ కూడా వేగవంతమైంది.

e-KYC సులభతరం - ఎలా చేసుకోవాలి?
e-KYC ప్రక్రియలో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెరిఫికేషన్ కేంద్రాలను పెంచింది. లబ్ధిదారులు క్రింది పద్ధతుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు

1. రేషన్ షాపుల (FPS) వద్ద:
మీ సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి, అక్కడ ఉన్న ఈ-పోస్ (e-PoS) మిషన్ ద్వారా వేలిముద్రలు (Biometric) వేసి e-KYC పూర్తి చేయవచ్చు. ఇది అత్యంత సులభమైన పద్ధతి.

2. ఆన్‌లైన్ ద్వారా:
మీ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ (PDS) వెబ్‌సైట్ ద్వారా కూడా చేయవచ్చు:
వెబ్‌సైట్‌లో 'e-KYC for Ration Card' ఆప్షన్ ఎంచుకోండి.
రేషన్ కార్డ్ నంబర్ మరియు ఆధార్ నంబర్ నమోదు చేయండి.
ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే OTPని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి.

3. మీ -సేవ / సచివాలయాల వద్ద:
గ్రామ/వార్డు సచివాలయాల్లో Able మీ-సేవ కేంద్రాల్లో కూడా డాక్యుమెంట్లు సమర్పించి e-KYC అప్‌డేట్ చేసుకోవచ్చు.


3. మీ-సేవ / సచివాలయాల వద్ద :
గ్రామ/వార్డు సచివాలయాల్లో లేదా మీ-సేవ కేంద్రాల్లో కూడా డాక్యుమెంట్లు సమర్పించి e-KYC అప్‌డేట్ చేసుకోవచ్చు.

ఎవరికి మినహాయింపు??
చిన్న పిల్లలు (ఐదేళ్ల లోపు వారు).
బయోమెట్రిక్ సరిగ్గా పడని వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్నవారు (వీరికి ప్రత్యామ్నాయ వెరిఫికేషన్ మార్గాలు అందుబాటులో ఉంటాయి).
గమనిక: మీ రేషన్ కార్డులో సభ్యుల పేర్లు తొలగించబడకుండా ఉండాలంటే, ప్రభుత్వం విధించిన గడువులోగా e-KYC పూర్తి చేసుకోవడం ఉత్తమం.



# సంపాదకీయం.. బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు



ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మఠాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశం గురించి, ప్రపంచం గురించి తెలియదనుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# తెలంగాణ ఉద్యమాన్ని దెబ్బతీసిన ఆంధ్ర పార్టీలకు స్థానిక సంస్థల్లో స్థానం అవసరమా..?




మన్నారం నాగరాజు.

తెలంగాణ లోక్‌సత్తా పార్టీ మాజీ అధ్యక్షులు.


**తెలంగాణలో ఆంధ్ర పార్టీలకు ఓటు అవసరమా అనే ప్రశ్న ఈ రోజు పుట్టినది కాదు. ఇది ఒక్క ఎన్నికతో సంబంధం ఉన్న నినాదం కూడా కాదు. ఇది తెలంగాణ సమాజం తన గుండెల్లో దాచుకున్న అనుభవాల సమాహారం. ఇది ఒక తరం కాదు, అనేక తరాలు మోసపోయిన చరిత్ర. రక్తం కారిన భూమి మాట్లాడుతున్న సత్యం. కన్నీటితో తడిచిన జ్ఞాపకాలు అడుగుతున్న ప్రశ్న. ఆశ, ఆగ్రహం, ఆత్మగౌరవం, అన్ని కలిసిన తెలంగాణ రాజకీయ ఆత్మకథ.**

**తెలంగాణ ఒక భూభాగం మాత్రమే కాదు. ఇది ఒక సామాజిక అనుభవం. ఒక నిరంతర పోరాటం. ఒక మానసిక స్థితి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ జీవితం ఎప్పుడూ సమానంగా లేదు. నీళ్లు ఉన్న నదులు ఉన్నా దాహం. నిధులు వస్తున్నాయనే లెక్కలు ఉన్నా దరిద్రం. విద్యా సంస్థలు ఉన్నా ఉద్యోగాలు లేవు. ఈ విరుద్ధాల మధ్య బతికిన ప్రజల మనసుల్లో పుట్టిన ఆవేదననే తెలంగాణ ఉద్యమం. అది పుస్తకాలలో రాసిన సిద్ధాంతం కాదు. అది ఆకలి, అవమానం, అన్యాయం కలిసి సృష్టించిన తిరుగుబాటు.**

సామాజికంగా తెలంగాణ ఒక నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న సమాజం. కానీ వ్యవసాయానికి నీరు లేదు. కూలీ జీవులు ఎక్కడ . కానీ కూలీకి గౌరవం లేదు. విద్యార్థులు సమన్యాయం ఎక్కడ . కానీ విద్యార్థుల కు అవకాశాలు లేవు. ఈ సామాజిక అసమానతలు తెలంగాణ ప్రజల జీవితాలను నిశ్శబ్దంగా మింగేశాయి. వలసలు సామాన్యమయ్యాయి. కుటుంబాలు చీలిపోయాయి. ఊర్లు ఖాళీ అయ్యాయి. ఇది సహజ ప్రక్రియ కాదు. ఇది విధానపరమైన హింస. సాంస్కృతికంగా తెలంగాణను ఎప్పుడూ తక్కువ చేశారు. భాషను ఎగతాళి చేశారు. యాసను అవమానించారు. పండుగలను చిన్న చూపు చూశారు. కళలను పక్కన పెట్టారు. తెలంగాణ పాటలు, కథలు, ఆచారాలు 'గ్రామీణం' అనే ముద్రతో పక్కకు నెట్టబడ్డాయి. ఇది కేవలం సాంస్కృతిక వివక్ష కాదు. ఇది మానసిక దోపిడీ. మనం తక్కువ అన్న భావనను ప్రజలలో నాటిన కుట్ర. మానసికంగా తెలంగాణ ప్రజలు రెండో తరగతి పౌరులుగా జీవించారు. తమ రాష్ట్రంలోనే పరాయివారిలా అనిపించుకునే స్థితి. తమ మాటకు విలువ లేకపోవడం. తమ సమస్యలు పట్టించుకోబడకపోవడం. ఈ మానసిక వేదనే తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసింది. ఇది ఉద్యోగం కోసం కాదు. ఇది కేవలం నీళ్ల కోసం కాదు. ఇది గౌరవం కోసం.

నీళ్ల సమస్య ఈ ఆత్మకథలో అతి పెద్ద అధ్యాయం. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ భూములను తాకకుండా పారిపోయినట్లే, తెలంగాణ హక్కులు కూడా రాజకీయ నిర్ణయాల్లో పారిపోయాయి. ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. కానీ అవి ఒకే ప్రాంతానికి ఉపయోగపడ్డాయి. చెరువులు ఎండిపోయాయి. రైతుల జీవితాలు కరువయ్యాయి. ఇది సహజ విపత్తు కాదు. ఇది రాజకీయ కుట్ర. ప్రణాళికాబద్ధమైన దోపిడీ.

ఈ దోపిడీకి రాజకీయ రక్షణ ఇచ్చినవారు ఎవరు? ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆంధ్ర ఆధారిత పార్టీలు. హైదరాబాద్‌ను నగదు యంత్రంలా వాడుకుని, తెలంగాణ గ్రామాలను విస్మరించారు. నగరం ఎదిగింది. కానీ ఆ ఎదుగుదల తెలంగాణ సమాజాన్ని సమగ్రంగా ఎదగనివ్వలేదు. హైదరాబాద్ సంపదను తెలంగాణ అభివృద్ధిగా మార్చలేదు. అది కొన్ని ప్రాంతాల రాజకీయ శక్తిగా మారింది.

ఈ అన్యాయాల నుంచే తెలంగాణ ఉద్యమం పుట్టింది. అది ఒక్క నాయకుడి కల కాదు. అది పల్లెల్లోంచి వచ్చిన ఆర్తనాదం. కాలేజీల్లో మార్మోగిన నినాదం. ఉద్యోగాల కోసం ఎదురుచూసిన యువత ఆశ. ఆత్మబలిదానాల్లో ప్రతిఫలించిన ఆత్మగౌరవం. ఈ ఉద్యమం ఎవరి అనుమతితో నడిచింది కాదు. ఎవరి దయతో సాధించబడింది కాదు.

ఉద్యమ సమయంలో తెలంగాణ పక్కన నిలవాల్సిన రాజకీయ శక్తులు ఎవరు? చాలా మంది నిలవలేదు. కొందరు భయపెట్టారు. కొందరు ఉద్యమాన్ని అణిచివేయాలని చూశారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే అభివృద్ధి ఆగిపోతుందని, హైదరాబాద్ నాశనం అవుతుందని ప్రచారం చేశారు. ఈ ప్రచారమే తెలంగాణ ప్రజల సంకల్పాన్ని మరింత బలపరిచింది.

రాష్ట్రం ఏర్పడింది. కానీ తెలంగాణ పోరాటం ముగియలేదు. అది కొత్త రూపం దాల్చింది. నీళ్ల పంపకాల పేరుతో, ట్రిబ్యునళ్ల పేరుతో, కేంద్ర నిర్ణయాల పేరుతో అన్యాయం కొనసాగుతూనే ఉంది. ఈ సమయంలో తెలంగాణకు అండగా నిలవాల్సిన రాజకీయాలు ఏమయ్యాయి?

టీడీపీ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చేసిన అన్యాయాలపై ఎప్పుడూ ఆత్మపరిశీలన చేయలేదు. క్షమాపణ చెప్పలేదు. రెండు కళ్ల సిద్ధాంతం అవలంబించింది, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా తెలంగాణ నీళ్ల హక్కులపై గట్టిగా మాట్లాడలేదు. ఆంధ్ర ప్రయోజనాలకు కోసం నిలబడ్డ పార్టీలు, తెలంగాణలో రాజకీయ స్థానం కోరుకోవడం ఏ నైతికత? ఇది రాజకీయ వ్యూహం కాదు. ఇది ప్రజల జ్ఞాపకాలను అవమానించడం.

జనసేన తెలంగాణ రాజకీయాల్లో ఒక నీడ మాత్రమే. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే దాని కేంద్రబిందువు. తెలంగాణ సమస్యలపై మౌనం దాని విధానం. తెలంగాణ ప్రజల ఓట్లను కేవలం సంఖ్యలుగా చూసే దృష్టి. ఇది మద్దతు కాదు. ఇది ఉపయోగించుకోవడం.

బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. కానీ తెలంగాణకు న్యాయం చేయడంలో విఫలమైంది. ప్రతి బడ్జెట్‌లో నిరాశ. ఇతర రాష్ట్రాలకు భారీ కేటాయింపులు. తెలంగాణకు మాటల మాయాజాలం. ఇది నిధుల సమస్య కాదు. ఇది గౌరవ సమస్య. ఇది రాజకీయ సంకల్పం లేని ద్రోహం. ఇక్కడ తెలంగాణ రాజకీయ ఆత్మకథలో అత్యంత బాధాకరమైన అధ్యాయం మొదలవుతుంది. తెలంగాణలోనే ఉండి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసే రాజకీయాలు. తెలంగాణ పేరు వాడుకుని, తెలంగాణ అస్తిత్వాన్ని బలహీనపరిచే నాయకులు. ఉద్యమ సమయంలో తెలంగాణ అని మాట్లాడి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమ స్వార్థాన్ని మాత్రమే అభివృద్ధి చేసిన నాయకులు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా చూసి చూడనట్టు వ్యవహరించే నాయకులు తెలంగాణకు అవసరమా? నీళ్ల దోపిడీ జరుగుతుంటే మౌనంగా ఉండే నాయకులు, కేంద్ర వివక్షను ప్రశ్నించలేని నాయకులు, తెలంగాణ హక్కులను ఢిల్లీ తలుపుల దగ్గర తాకట్టు పెట్టే నాయకులు ప్రజలకు ఎందుకు కావాలి?




మున్సిపాలిటీ ఎన్నికలు చిన్న ఎన్నికలు కావు. ఇవే ప్రజల రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవే రాజకీయ నిజాయితీని పరీక్షిస్తాయి. తెలంగాణ అస్తిత్వాన్ని గౌరవించని పార్టీలకు ఇక్కడ బలం ఇవ్వడం అంటే, రేపటి నిర్లక్ష్యానికి వేదిక వేయడమే.

ఓటు ఒక ఆయుధం. అది జ్ఞాపకం. ఉద్యమంలో కార్చిన రక్తానికి ఇచ్చే విలువ. తెలంగాణ ఆత్మగౌరవానికి ఇచ్చే రాజకీయ సంతకం. ఆ ఓటును ఎవరికైనా ఉచితంగా ఇవ్వలేం.

తెలంగాణ ప్రజలు ఒకప్పుడు అడిగారునీళ్లు, నిధులు, నియామకాలు. ఇప్పుడు అడుగుతున్నారుగౌరవం, స్వాభిమానం, రాజకీయ నిజాయితీ. ఈ రోజు తెలంగాణ ముందు ఉన్న ప్రశ్న చాలా స్పష్టం. ఆంధ్ర ఆధారిత పార్టీలకు, తెలంగాణను నిర్లక్ష్యం చేసిన జాతీయ పార్టీలకు, తెలంగాణలోనే ఉండి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసే నాయకులకు మళ్లీ మళ్లీ అవకాశాలు ఇవ్వాలా?

ఈ ప్రశ్నకు సమాధానం ఏ పార్టీ కార్యాలయంలో లేదు. అది తెలంగాణ ప్రజల మనసుల్లో ఉంది. వారి జ్ఞాపకాల్లో ఉంది. వారి అనుభవాల్లో ఉంది. ఓటు ద్వారా గెలిపించాలా? ఓటుతో బొంద పెట్టాలా? ఇది కేవలం ఎన్నికల తీర్పు కాదు. ఇది తెలంగాణ రాజకీయ ఆత్మకథలో రాసే తదుపరి అధ్యాయం. ఈ అధ్యాయం ఎలా ఉండాలన్నది తెలంగాణ ప్రజల చేతుల్లోనే ఉంది.

ఈ రాజకీయ ఆత్మకథను రేపటి తరానికి పూర్తిగా అర్థమయ్యేలా చేయాలంటే కొన్ని నిజాలను ఇంకా స్పష్టంగా రాయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మోసం ఒక్కసారిగా జరగదు. అది విధానంగా, అలవాటుగా, తరాలుగా కొనసాగుతుంది. ఆంధ్ర ఆధారిత రాజకీయాలు తెలంగాణతో చేసిన మోసం కూడా అలాగే జరిగింది. అభివృద్ధి పేరుతో, ఐక్యత పేరుతో, సమైక్యత పేరుతో తెలంగాణను క్రమంగా ఖాళీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి మ్యాప్‌ను చూస్తే ఒక స్పష్టమైన గీత కనిపిస్తుంది. పెట్టుబడులు ఎక్కడికి వెళ్లాయి? పరిశ్రమలు ఎక్కడ కేంద్రీకృతమయ్యాయి? విద్యా సంస్థలు, వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు ఎవరి అవసరాలకు అనుగుణంగా నిర్మించబడ్డాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితే తెలంగాణ వెనుకబాటుకు ఎవరు కారణమో అర్థమవుతుంది. ఇది భావోద్వేగం కాదు. ఇది గణాంకాల వెనుక దాచిన రాజకీయ ఉద్దేశం.

హైదరాబాద్ విషయంలో జరిగిన మోసం అత్యంత సూక్ష్మమైనది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా ప్రకటించినప్పుడు అది తెలంగాణకు దక్కిన గౌరవంగా కనిపించింది. కానీ వాస్తవంలో హైదరాబాద్‌ను తెలంగాణ అభివృద్ధికి సాధనంగా కాకుండా, తెలంగాణను నియంత్రించడానికి ఆయుధంగా వాడుకున్నారు. నగరంలో సంపద సృష్టి జరిగింది. కానీ ఆ సంపద గ్రామాలకు చేరలేదు. ఉద్యోగాలు వచ్చాయి. కానీ అవి స్థానికులకు దక్కలేదు. హైదరాబాద్ వెలిగింది. తెలంగాణ పల్లెలు చీకట్లోనే మిగిలాయి.

నీళ్ల విషయంలో జరిగిన అన్యాయం కేవలం ప్రాజెక్టులకే పరిమితం కాదు. అది ఒక దృక్పథం. 'ఎగువ ప్రాంతం త్యాగం చేయాలి' అనే భావనను తెలంగాణపై రుద్దారు. త్యాగం అంటే ఏమిటి? ఎవరికి త్యాగం? తరతరాలుగా ఎండిపోయిన చెరువులు, వలస వెళ్లిన రైతులు, అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలు ఇవన్నీ త్యాగాలేనా? ఈ త్యాగానికి ఫలితం ఎవరికి దక్కింది?ఆంధ్ర రాజకీయ నాయకత్వం ఎప్పుడూ తెలంగాణను సమాన భాగస్వామిగా చూడలేదు. ఓటు బ్యాంకుగా చూసింది. వనరుల నిల్వగా చూసింది. అవసరమైనప్పుడు భావోద్వేగాలతో మోసం చేసింది. అవసరం తీరిన తర్వాత నిర్లక్ష్యం చేసింది. ఈ మోసానికి పార్టీల పేర్లు మారినా, విధానం మాత్రం మారలేదు.

రాష్ట్ర విభజన తర్వాత కూడా ఈ మోసం కొత్త రూపంలో కొనసాగుతోంది. ట్రిబ్యునళ్ల పేరుతో కాలయాపన. కేంద్ర నిర్ణయాల పేరుతో చేతులు దులుపుకోవడం. 'ఇది మా పరిధి కాదు' అనే నెపంతో బాధ్యత నుంచి తప్పించుకోవడం. ఇవన్నీ రాజకీయ నైపుణ్యాలు కాదు. ఇవి బాధ్యతారాహిత్యానికి సంకేతాలు.

ఇక్కడ రేపటి తరం ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ రాష్ట్రం రావడం ఒక ముగింపు కాదు. అది ఒక ప్రారంభం మాత్రమే.

రాష్ట్రం వచ్చిందంటే మోసం ముగిసిపోయిందని అనుకోవడం, చరిత్రను మరోసారి మోసం చేయడమే. తెలంగాణ రాష్ట్రం ఒక భౌగోళిక గీత కాదు ,అది అనేక దశాబ్దాల అనుభవాల సమాహారం. ఉద్యమాల గాయాలు, ఆశల ఎత్తులుపతనాలు, మాటలకన్నా మౌనం ఎక్కువగా మాట్లాడిన కాలాలుఇవన్నీ కలిసిన రాజకీయ జ్ఞాపకం తెలంగాణ. అందుకే ఇక్కడ రాజకీయాలను ఎప్పుడూ అప్రమత్తంగా గమనించాల్సిందే. ముఖ్యంగా "ఇక అంతా అయిపోయింది" అన్న తృప్తి అత్యంత ప్రమాదకరం.

ఆంధ్ర పార్టీలకు ఓటు అవసరమా? అనే ప్రశ్నకు సమాధానం భావోద్వేగంలో లేదు. అది జ్ఞాపకంలో ఉంది. అనుభవంలో ఉంది. తెలంగాణ ప్రజలు ఆ ప్రశ్నను కోపంతో కాదు, శాంతంగా తమ గతాన్ని తవ్వుకుంటూ అడగాలి. ఆ పార్టీలు తెలంగాణను ఎలా చూశాయి? ఒక సమాన భాగస్వామిగా చూశాయా? లేక వనరుల గనిగా మాత్రమే చూశాయా? రాజకీయంగా ఉపయోగపడినంతవరకే గుర్తుంచుకుని, అవసరం తీరాక నిర్లక్ష్యం చేశాయా? ఈ ప్రశ్నలకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగినప్పుడే ఓటు అనే ఆయుధం సరైన దిశలో ప్రయోగించబడుతుంది.

తెలంగాణ చరిత్రలో అభివృద్ధి అసమానతలు యాదృచ్ఛికంగా జరగలేదు. అవి విధానాల ఫలితం. నీళ్లు, నిధులు, నియామకాలుఈ మూడు అంశాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం లెక్కలతో రుజువైనది. అయినా "అన్నీ రాజకీయాలే" అంటూ ప్రజలను నిశ్శబ్దంలోకి నెట్టే ప్రయత్నాలు జరిగాయి. ఆ నిశ్శబ్దమే అత్యంత ప్రమాదకరమైన అధ్యాయం. ఎందుకంటే రక్తం కారినప్పుడు కనిపిస్తుంది, కానీ మౌనంతో జరిగిన అన్యాయం తరాల పాటు కొనసాగుతుంది.

ఈ వ్యాసం ఎవరికీ వ్యతిరేకంగా రాయబడింది కాదు. ఇది వ్యక్తుల మీద దాడి కాదు. ఇది తెలంగాణకు అనుకూలంగా రాసిన హెచ్చరిక. ద్వేష రాజకీయాల కోసం కాదుజ్ఞాపక రాజకీయాల కోసం. గతాన్ని గుర్తు పెట్టుకోవడం అంటే పగ పెంచుకోవడం కాదు, మళ్లీ మోసపోకుండా ఉండడం. "అప్పుడెప్పుడో జరిగింది కదా" అని మర్చిపోవడమే మోసగాళ్లకు బలం ఇస్తుంది. తెలంగాణ రాజకీయ ఆత్మకథలో ప్రతి అధ్యాయం రక్తంతో రాసినది కాదు. కొన్ని అధ్యాయాలు నిర్లక్ష్యంతో రాసినవి. కొన్ని అబద్ధాలతో నింపబడ్డవి. మరికొన్ని ఉద్దేశపూర్వక మౌనంతో మూసివేయబడ్డవి. కానీ చివరి అధ్యాయం మాత్రం ఎప్పుడూ ప్రజల చేతుల్లోనే ఉంటుందిఅది ఓటుతో రాయబడుతుంది. ఆ ఓటు భావోద్వేగంతో కాదు, జ్ఞాపకంతో పడితేనే దానికి అర్థం ఉంటుంది.

ప్రజాస్వామ్యంలో ఓటు ఒక హక్కు మాత్రమే కాదు, ఒక బాధ్యత. ముఖ్యంగా తెలంగాణ లాంటి అనుభవం ఉన్న సమాజంలో ఆ బాధ్యత మరింత ఎక్కువ. ఎందుకంటే ఇక్కడ తప్పు ఎంపికల తార , తరాలుగా చెల్లించాల్సి వచ్చింది. కాబట్టి "ఎవరు ఎక్కువ మాట్లాడుతున్నారు?" అనే ప్రశ్న కంటే "ఎవరు గతంలో ఎలా ప్రవర్తించారు?" అనే ప్రశ్న ముఖ్యం. మాటలు ఎన్నికల వరకే ఉంటాయి, విధానాలు మాత్రం దశాబ్దాల పాటు ప్రభావం చూపుతాయి.

రేపటి తరం మళ్లీ అదే మోసానికి గురి కాకుండా ఉండాలంటే, ఈ తరం జ్ఞాపకంతో ఆలోచించాలి. రాష్ట్రం వచ్చిందని చరిత్ర ముగిసిపోలేదు. చరిత్ర ఇప్పుడు కొత్త దశలోకి ప్రవేశించింది. ఆ దశను ఎలా రాయాలన్నది రాజకీయ పార్టీల చేతుల్లో లేదుతెలంగాణ ప్రజల చేతుల్లోనే ఉంది. జ్ఞాపకంతో వేసిన ఓటు మాత్రమే తెలంగాణ భవిష్యత్తును కాపాడగలదు.

# అభివృద్ధి, యువతకు అవకాశాలే లక్ష్యం

**- ఓటర్లను ఆశీర్వదించమని కోరిన రాజండ్ల దీపికా వెంకట్ రామ్ రెడ్డి**





**శంకర్ పల్లి, వెలుతురు ఫిబ్రవరి 06:** రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజండ్లా దీపికా వెంకట్ రామ్ రెడ్డి ఓటర్లను తనకు ఆశీర్వాదం అందించాలని వినమ్రంగా కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల నమ్మకం, ఆశీర్వాదమే తనకు ప్రధాన బలమని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. మాటలకన్నా పనితోనే ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.

## ఆరుట్ల శివాలయం ఆవరణలో శివ స్వాముల జ్యోతిర్లింగాల ఇరుముడి పడిపూజ ఘనంగా జరిగింది

**-జ్యోతిర్లింగాల ఇరుముడి పడిపూజలో పాల్గొన్న ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ వార్డు సభ్యులు**

**-నూకం బాలరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శివ స్వాములకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 6:** మంచాల మండలం ఆరుట్ల గ్రామం లో శివాలయం ఆవరణలో శివ స్వాముల జ్యోతిర్లింగాల ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమం శివ స్వాముల గురుస్వామి నూకం నా గేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జ్యో తిర్లింగాలమహా పడిపూజ ఘనంగా నిర్వహించారు శివ స్వాముల ఆట లపాటలతో శివాలయం ఆవరణం మొత్తం శివనామస్మరంతో మారు మోగింది శివస్వాములకు వచ్చిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకంబాలరాజ్ ముది రాజ్ ఆధ్వర్యంలో శివ స్వాములకు జ్యోతిర్లింగాల పూజా కార్యక్రమాన్ని తిలకిం చడానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన ఆరుట్లగ్రామ సర్పం చ్ మానిపాటి శోభాకుమార్ వార్డు సభ్యులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు వార్డు స భ్యులు వివిధ పార్టీల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## 2 వ వార్డు ఎన్నికల ప్రచారంలో ముందంజలో స్వతంత్ర అభ్యర్థి కుతాడి ప్రభాకర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 6** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 2 వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న కుతాడి ప్రభాకర్ తనదైన శైలిలో పాదయాత్ర పద్ధతిలో ఇంటింటి కి తిరుగుతూ తను చేయబోయే అబివృద్ధి పనుల గురించి వివరిస్తూ వినూత్న శైలిలో ప్రచారం నిర్వహించడం చూసి వార్డు ప్రజల ఆదరణ పొందడం చూస్తే ప్రధాన పార్టీలు సైతం జంకుతున్నాయని వార్డు ప్రజలు చర్చించుకోవడం చెప్పుకోదగ్గ విషయం.ప్రజలు సైతం ఇట్లాంటి వ్యక్తులు పదవులలో ఉండడం చాలా అవసరం అని భావిస్తున్నారు.2 వ వార్డులో అధ్వానమైన రోడ్లు,మురికి కాలువలు ఉన్నాయని అబివృద్ధి కి నోచుకోలేదని ,ఇండ్లు,అన్నిరకాల పెన్షన్లు రావడం లేదని,లేనివారికి అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు వార్డు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు.

## లోయపల్లి గ్రామంలో నూతన కాలనీలో డ్రైనేజీ లీకేజీ కాకుండా మరమ్మతులు చేయాలి



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 6:** మంచాల మండలం లోయపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న నూతన కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది దోమల కారణంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి ఈ సమస్యను గ్రామపంచాయతీ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పరిష్కారం కావడంలేదు ఈ సమస్యచాలా కాలంగా ఉంది ఈసమస్యనివెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ అధికారులను ప్రజాప్రతి నిధులను కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు ఈకార్యక్రమంలోకాలనీ వాసులు గోపగోని హన్మంతు బొంగు సైదులు బొడ్డుపల్లి జంగయ్య కావాలి అనిల్ ఐతరాజు ఆదిత్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రచారం

**- ప్రజలకు సేవ చేసే వారికి అవకాశం ఇవ్వండి ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం**

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**






**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 6:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీఎ న్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి సీతారాంపేట్ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి టేకులకమలాకర్ రెడ్డికి మద్దతుగా ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యేమల్ రెడ్డి రంగారెడ్డిసీతారాంపేట్ లో వీధులన్నీ పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి ప్రజలను ఆ ప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తంగుర్తుపై ఓటువేసి కమలాకర్ రెడ్డిని గెలిపించాలని ప్ర చారం నిర్వహించారు సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ సీ తారాంపేట్ అభివృద్ధి చెందాలంటే యువనాయకుడు కమలాకర్ రెడ్డిని గెలిపిం చండి బిఆర్ఎ స్ పార్టీకి అభ్యర్థులే లేరు ఇంక చైర్మన్ ఎలా గెలుస్తారు.ఎన్నికల ప్రచారంలో ప్రజలు పాల్గొనకుం డా ఓటర్లను దాచిపెట్టడం సిగ్గుచేటు నిర్భంధంతో ప్రజల తీర్పునుమార్చలేరు.ప్రజలనుదాచిపెట్టొ చ్చుకానీ ప్రజల మనసులోఉన్న కాంగ్రెస్ పార్టీపై ప్రేమనుదాచిపెట్టలేరు సీతారాంపెట్ లొప్రభుత్వ భూమిలో పేదప్రజలకు ఇండ్ల పట్టాలుఇస్తాను సీతారామ్ పేటలోఒక్కపెంకుటిల్లు కూడాఉండ కూడదు అందరికిఇందిరమ్మ ఇండ్లు ఇస్తాను కులసంఘాలకు స్మశానవాటికను ఇస్తానుఅధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయి అధికారం లేని వారికి ఓటు వే సి వృధాచేసుకోవద్దువారికీ ఓటువేస్తేమీ గ్రామ అభివృద్ధి కోసంఎవరి దగ్గరకి వెళ్తారో ఒక్కసారి ఆ లోచించండి కమలాకర్ రెడ్డి గెలిస్తే మీ సీతారాంపేటకు కావాల్సిన నిధులనుకేటాయించి అభి వృధిచేస్తాను15 సంవత్సరాలుగజరగని అభివృద్ధిని కేవలంరెండు సంవత్సరాలలోచేసిచూయి స్తున్నాను అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాని కే సాధ్యంఅని అన్నారు సీతారాంపేట ప్రజలు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నిక ల్లోకాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి గుర్తుహస్తంగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి సీతారాంపేటలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కావడపల్లి విజయ లక్ష్మిసింహారెడ్డి మాజీ సర్పంచ్ లు మల్లంనరసింహగౌడ్ పల్లాటి యా దయ్య మాజీ ఎంపిటిసి పల్లాటి మల్ల య్య సీనియర్ నాయకులు యాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిఆల్వా ల్ రెడ్డి భూపాల్ దానయ్యగౌడ్ బాలరాజుగౌడ్ రాజేష్ మనోజ్ రెడ్డి నాని కే శివ సీతారాంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తునపాల్గొన్నారు

## సంస్థాన్ నారాయణపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు

**-గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్**



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఫిబ్రవరి 6:** సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల లింగస్వామి జన్మదిన సందర్భంగా ఉప్పల లింగస్వామితో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలుఘనంగా ని ర్వహించారు గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మిలింగస్వామిదంపతులనుశాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గంవైయస్సార్ మాధగో ని జంగయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీమునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడుఎండిరహీంషరీఫ్ ఈ సందర్భంగా మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ ఉప్పల లింగస్వామి ప్రజాసేవకుడు ప్రజ లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఆపదవచ్చినా నేనుఉన్నానుఅంటూధైర్యం చెప్పుతూవెంటనే స్పందించి ప్రజల సమస్యలకు పరిష్కారంచూపే గొప్ప రాజకీయనాయకుడు ఉప్పల లింగస్వామి అనిఅన్నారుప్రజలకు సేవచేసే గొప్పమనసున్న నాయకుడు లింగస్వామి అని అన్నారు లింగస్వామి రాజకీయంగా ఇంకాఎదిగి ప్రజాసేవ చేయాలనిఅని అన్నారు కార్య క్రమంలో గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ వార్డుసభ్యులుమాజీ సర్పంచ్ కోటిరెడ్డి నరసింహ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వార్డు సభ్యుడు మందుగుల బాలకృష్ణరాచకొండరమేష్ సినియర్ ఫోటోగ్రాఫర్ రిపోర్టర్ సాయిగౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొ న్నారు

# గడ్డం సతీష్ 14 యేండ్ల ప్రస్థానం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06** గడ్డం సతీష్.. ఈ పేరు వినగానే అందరికీ "జై శ్రీరామ్" అనే పిలుపే వినిపిస్తుంది. హిందూ ధర్మం పట్ల తనకున్న అమితమైన భక్తి శ్రీరామనవమి, హనుమాన్ జయంతి రోజు ఘనంగా నిర్వహించే శోభయాత్రలో కాషాయపు జెండై ఎగురుతుంది. ఆ భక్తే నమ్మిన సిద్ధాంతాలతో బిజెపి పార్టీలో క్రియాశీలకంగా 14యేండ్లుగా పార్టీ జెండా మోసేలా చేసింది. పార్టీ పెద్దలు ఏ పిలుపిచ్చినా సరే వానర సైన్యంలా కదిలేలా చేసింది. విద్యార్థి దశనుంచే గడ్డం సతీష్ సేవా దృక్పధం కలిగి ఉండటం విశేషం, ఆపదలో సతీషన్నా అంటూ వచ్చినవారికి నేనున్నానంటూ కొండంత అండగా ఉండే సోదర భావాన్ని అప్పటి ముషీరాబాద్ ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ నిశితంగా గమనించేవారు. హిందూ ధర్మం పట్ల అంకితభావం కలిగిన గడ్డం సతీష్ ని ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ పిలిపించి నీలాంటి సైనికులు బిజెపి పార్టీలో ఉండాలంటూ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలా మొదలైన తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదురుకుంటూ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, హిందూ ధర్మం పట్ల అందరికీ అవగాహన కలిగిస్తూ, బిజెపి పార్టీ యొక్క గొప్పతనం వివరిస్తూ, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని 2025వ సంవత్సరంలో రాంనగర్ డివిజన్ కి అధ్యక్షుడిగా పార్టీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. రాంనగర్ డివిజన్ లో అధ్యక్షుడి హోదాలో పార్టీ గెలుపు కోసం క్యాడర్ ను బలోపేతం చెయ్యడంలో తన మార్క్ చూపించారు. సతీష్ కార్య దక్షత, చురుకైన మాటలు, ప్రతిపక్షాల మీద చేసే ఘాటైన విమర్శలు, స్థానిక అభివృద్ధి కోసం చేస్తున్న కృషి చూసి అనతి కాలంలోనే డివిజన్ ప్రజలు నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే రాంనగర్ డివిజన్ అధ్యక్షుడిగా గడ్డం సతీష్ సక్సెస్ అయ్యారనే చెప్పొచ్చు. ఈ మధ్యకాలంలో జరిగిన జీహెచ్ఎంసి డీలిమిటేషన్ కింద, రాంనగర్‌ను చిక్కడపల్లి నుండి బాగ్ లింగంపల్లితో కలిపి కొత్త డివిజన్‌గా ఏర్పరచారు, దీనిపై హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలైన నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ ఎన్నికలు, అభివృద్ధి పనుల్లో ఇంకా రాంనగర్‌గానే ఉపయోగించబడుతుంది. రాంనగర్ డివిజన్ లో సతీష్ కు ప్రజల్లో అనూహ్యంగా మద్దతు పెరుగుతుంది. ఒకదశలో కాబోయే కార్పొరేటర్ అంటూ సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతూ ఊహాగాణాలు ఉపందుకున్నాయి. ఈ డిమాండ్ సోషల్ మీడియాలో గట్టిగా వినిపిస్తోంది. డివిజన్ స్థాయిలో బీజేపీ పార్టీ బలపడటానికి సతీష్ నాయకత్వం కీలకంగా మారి, యువకులు, మహిళల్లో పార్టీకి మద్దతు పెరగడానికి కారణమయ్యారనే వాదన వినిపిస్తుంది. స్థానిక రాజకీయాల్లో అనుభవం అతన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. రాంనగర్ డివిజన్ లో స్థానిక అభివృద్ధికి కొత్త ఊపు తీసుకొచ్చాడని డివిజన్ ప్రజలు భావిస్తున్నారు. ఈ మేరకు రాంనగర్ డివిజన్ ప్రజల్లో అద్భుతమైన స్పందన కలిగిన యువ నాయకుడిగా, రాజకీయంగా బంగారు భవిష్యత్తు కలిగిన లీడర్ గా రాబోవు రోజుల్లో గడ్డం సతీష్ కార్పొరేటర్ గా పోటి చేస్తాడా లేదా అనేది వేచి చూడాల్సిందే.

## ఎన్ జీ కళాశాల అతిథి అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా జాజుల దినేష్



**నల్లగొండ వెలుతురు ఫిబ్రవరి 06:** నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఆటానమస్), నల్గొండలో అతిథి అధ్యాపకుల సంఘం కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు ముఖ్య సలహాదారులు జీ గోవర్ధనగిరి, జి, అంజయ్య, జానారెడ్డి, వహీదా బాబా, ఎన్ శంకరయ్య, ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా జాజుల దినేష్, ఉపాధ్యక్షులు డా అంకుస్, ప్రధాన కార్యదర్శిగా డా. శ్వేత, కోశాధికారిగా ఎస్. ప్రభాకర్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వై. కిరణ్, సంయుక్త కార్యదర్శిగా కే. రమా, బాల, కే శ్రవణ్ కుమార్, ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారం, వృత్తి హక్కుల పరిరక్షణ, అకడమిక్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎన్నిక అయినవారికి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



## 2 వ వార్డులో ప్రచారంలో దూసుకు పోతున్న జాదవ్ మోతిలాల్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)ఫిబ్రవరి 6** ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 2 వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాదవ్ మోతిలాల్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. పట్టభద్రుడు చదువుకున్న వ్యక్తి అయినందున వార్డు ప్రజలు అనూహ్యమైన ఆదరణ చూపించడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోతిలాల్ జాదవ్ గడప గడప కు తిరుగుతూ ప్రచారం చేస్తూ అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## ప్రచారంలో 16 వ వార్డు అభ్యర్థిని దీక్షిత వంశీకృష్ణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 6:** కామారెడ్డి పట్టణంలోని 16 వ వార్డులో శుక్ర వారం నాడు ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తూ గతంలో తన భర్త ఐన వంశీకృష్ణ అనేక అబివృద్ధి పనులు చేశారని ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే అధిక నిధులు తీసుకు వచ్చి వార్డు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందు ప్రియ తో పాటు వంశీ కృష్ణ కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ యాక్ట్ 11వ ఎడిషన్ బుక్ అవిష్కరణ

**కొత్త ఎక్సైజ్ యాక్ట్ బుక్‌ను కమిషనర్ సి.హరికిరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు**



**బషీర్ బాగ్ వెలుతురు 6 ఫిబ్రవరి :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో శు క్రవారం కమిషనర్ సి.హరికిణ్ చేతులమీదుగా ఎక్సైజ్ యాక్ట్ 11వ ఎడిషన్ అవిష్కరించారు. 2026 జనవరి వరకు వచ్చిన కొత్త నిబంధలను చేర్చుతూ ఏసియా లా బుక్ హౌజ్ ముద్రించిన 11వ ఎక్సైజ్ యాక్ట్ బుక్‌ను కమిషనర్ చేతుల మీదుగా అవిష్కరింప చేశారు. 2021లో ఎక్సైజ్ యాక్ట్ బుక్ ముద్రించడం జరిగింది. ఐదు సంవత్సరాల అనంతరం తిరిగి కొత్తగా వచ్చిన ఎక్సైజ్ నిబంధనలను చేర్చుతూ ముద్రించిన బుక్‌ను ఎక్సైజ్ యాక్ట్ 2026 11వ ఎడిషన్ బుక్‌ను ముద్రించారు. ఎక్సైజ్ యాక్ట్ బుక్ అవిష్కరణ కార్యక్రమంలో ఏసియా లా బుక్ పబ్లిష్ అండ్ డిస్ట్రిబ్యూటర్ సునీల్ గోష్, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, లా బుక్ హౌజ్ నుంచి సుదర్శన్ సింగ్,అసిస్టెంట్ కమిషనర్ శీలం శ్రీనివాస్, ఏఈఎస్ జీవన్ కిరణ్‌లు ఉన్నారు.

## పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష వాయిదా వేయాలి



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 06:** మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈనెల 10వ తేది నుంచి నిర్వహించనున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని కోరుతూ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. ఉపేందర్ సార్ కి బిఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్‌లివిద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ ఈనెల 8, 9 తేదీలలో జ.ఎజు పరీక్షలు మరియు మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రయాణం మరియు హాజరు విషయంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. అదేవిధంగా కొన్ని కోర్సుల సిలబస్ కూడా పూర్తిస్థాయిలో పూర్తికాలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ప్రయోజనార్థం మొదటి సెమిస్టర్ పరీక్షలను కనీసం ఒక నెల రోజుల పాటు వాయిదా వేయాలని యూనివర్సిటీ అధికారులను బిఆర్ఎస్వి నాయకులు కోరారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు మల్కాపురం విద్యార్థులు

**వెలుతురు దండు మల్కాపురం ( చౌటుప్పల్ మండలం) ఫిబ్రవరి 06:** జిల్లాస్థాయి "పి ఎం శ్రీ " ఫుట్ బాల్ పోటీలలో చౌటుప్పల్ మండలం మల్కాపూర్ హైస్కూల్ కు చెందిన బాలికలు ప్రథమ స్థానం మరియు బాలురు ద్వితీయ స్థానం లో గెలుపొందారు. వీరిలో మల్కాపూర్ ఉన్నత పాఠశాల కు చెందిన ఏడుగురు బాలురు, 11మంది బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయినారు. ఎంపిక అయిన విద్యార్థిని, విద్యార్థులను యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో శ్రీ సత్యనారాయణ గారు, చౌటుప్పల్ మండల విద్యాధికారి శ్రీ గురవారావు గారు, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి తనూజ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి భావన గారు, ఉపాధ్యాయ బృందం, మల్కాపూర్ సర్పంచ్ శ్రీ నిరంజన్ గౌడ్ గారు, ఉప సర్పంచ్ శ్రీ నరసింహ గారు అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనుటకు సహాయం చేయవలసిందిగా స్థానిక దాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు.









## మున్సిపల్ ఎన్నికల్లో BRSకు.. ఓట్లు అడిగే హక్కులేదు

### - ఎమ్మెల్యే వేముల వీరేశం





**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 06:** చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ సునామీ ఖాయం 12కి 12 వార్డులు గెలుపే లక్ష్యంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 04వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోనేటి యల్లయ్య, 06వ వార్డు అభ్యర్థి జెర్రిపోతుల సత్యనారాయణ, 02వ వార్డు అభ్యర్థి జడల పూలమ్మ మల్లయ్య కు చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఘన విజయం అందించాలని గౌరవ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. చిట్యాల మున్సిపాలిటీలో ఈసారి కాంగ్రెస్ పార్టీ సునామీ తథ్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిధులు విడుదల చేయక ప్రజలను మోసం చేసిందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉండటంతో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్‌లో ఉన్న 250 ఇండ్లను వెంటనే కేటాయించి పేదల ఇంటి కలను నెరవేర్చుతామని ధీమా వ్యక్తం చేశారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన.... కాంగ్రెస్ సర్కార్

**- స్థానిక ఎమ్మెల్యే వీరేశం కు సవాలు విసిరిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**- గతంలో నేను ఎమ్మెల్యే గా ఉండి మున్సిపాలటీ నీ అభివృద్ధి చేశాను**

**- ఎమ్మెల్యే గా ఈ 25 నెలల కాలంలో మీరు చిట్యాల కు తెచ్చిన నిధులు ఎన్నో కనకదుర్గమ్మ గుడి దగ్గరకు వచ్చి శ్వేతపత్రం విడుదల చేయాలంటూ సవాలు విసిరిన మాజీ ఎమ్మెల్యే**



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 06:** చిట్యాల మున్సిపాలిటీలో 8,11,12 వార్డులలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరుగుతూ కేసీఆర్ హయాంలో చిట్యాల మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎండగడుతూ ఆయన ఓట్లు అభ్యర్థించారు. అబద్ధాలు హామీలు, అమలుకానీ ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమిలేక ఓటమి భయంతో చేస్తున్న విష ప్రచారాలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ. ప్రజా ఆశీర్వాదంతో చిట్యాల మున్సిపాలిటీలోని అన్నీ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలవబోతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారి సారథ్యంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలు గుర్తుపెట్టుకున్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలన్ని ప్రజలు గ్రహించారు. కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడిని పోగొట్టుకొని తప్పుచేసామని ప్రజలంతా ఇప్పుడు భాద పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమీలేక మా పార్టీ అభ్యర్థులపై విష ప్రచారాలు చేసే పనిలో స్థానిక ఎమ్మెల్యే ఉన్నారు. మాపై, మా అభ్యర్థులపై అసత్య ఆరోపణలు, విష ప్రచారాలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు సవాల్ చేస్తున్నా. చిట్యాల మున్సిపాలిటీలో మీరు, మేము చేసిన పనులతో కనకదుర్గమ్మ సాక్షిగా ప్రజలతో రెఫరెండం తీసుకుందాం... చిట్యాల మున్సిపాలిటీలో మేము పనులు చెయ్యలేదని నిరూపిస్తే మా అభ్యర్థులందరినీ పోటీ నుండి తప్పిస్తా. కాంగ్రెస్ నాయకులు ఎన్ని అసత్య ఆరోపణలు, విష ప్రచారాలు చేసినా ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అక్రమ కేసులు, బెదిరింపులకు బిఆర్ఎస్ శ్రేణులు ఎవ్వరూ భయపడరు.. అక్రమ సంపాదనతో, దోచుకున్న డబ్బులతో, అధికారంతో కాంగ్రెస్ పెట్టే ప్రలోభాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులెవ్వరూ లొంగరు. మనం చేసిన మంచి పని, సేవ మరియు మన వ్యక్తిత్వంతోనే ప్రజలు మనల్ని ఆదరిస్తారు... భూతులు మాట్లాడటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిహెచ్డి చేస్తే, బెదిరింపులు, రౌడీయిజం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే పిహెచ్డి చేశారు.. పక్కన ఉన్న మనుషులకు కూడా నమ్మని నీచ సంస్కృతి స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేది. కుటుంబంలో పంచాయతీలు పెట్టి పచ్చని కుటుంబాల్లో చిచ్చులు పెట్టే విషపు స్వభావం కలిగిన



వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే. ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల నోటికి అడ్డ అదుపు లేకుండా, వయస్సుకు కూడా గౌరవం లేకుండా స్థాయికి మించి మాట్లాడుతున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు మాట్లాడే ప్రతీ మాటకు, చేసే ప్రతీ ఆరోపణకు మూల్యం చెల్లించక తప్పదు. నేను నాడైనా, నేడైనా, రేపైనా ప్రజల పక్షానే ఉన్నా, ప్రజలకోసమే పని చేస్తా, ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అల్లకల్లోలంగా మారింది. 25 నెలల్లో చిట్యాల మున్సిపాలిటీకి స్థానిక ఎమ్మెల్యే ఏం చేశాడో శ్వేతపత్రం విడుదల చేసి ఎన్నికలకు రావాలి... నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేండ్లలో ఏం చేశానో గల్లీ గల్లీకి తిప్పుతూ నేను చేసిన అభివృధి చూపిస్తా. మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే ప్రజలు కారు గుర్తుపై ఓటెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజల ఆశీర్వాదం, దీవెనలతో చిట్యాల మున్సిపాలిటీలో పన్నెండుకు పన్నెండు సీట్లు గెలవబోతున్నాం...

## గర్ధాస్ అనసూయ మృతుదేహానికి నివాళులు అర్పించిన యువ నాయకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 06:** గ్రామం ఇంద్రపాలనగరం గర్ధాస్ అనసూయ పార్థివదేహానికి నివాళు లు అర్పించిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ, స్వామి,కాటపల్లి యాదయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, ఈర్లపల్లి మల్లయ్య, మండల నాయకులు రాస వెంకటేశం, కార్యదర్శి రవ్వ నర్సింహా, గర్ధాస్ కరుణాకర్, నక్క వెంకటేశం, గర్ధాస్ వెంకటేష్, సింగణబోయిన దినేష్, మంటి బిక్షం, రేపాక సత్తయ్య,రాదారపు మల్లేశం, గర్ధాస్ శ్రీకాంత్, గోళ్లేపల్లి యాదయ్య, గర్ధాస్ సాయి, కంబాలపల్లి శ్రీశైలం, శివగల్ల సంపత్, బోనగిరి మధు, బోనగిరి మహేష్, వెలిమినేటి నరేష్, పుట్టలసాయికుమార్, నీరుడు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**గుండాల, ఫిబ్రవరి 6 (వెలుతురు):** ఆలేరు నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన సీఎం కప్2026 క్రీడా పోటీలలో గుండాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఆలేరు మండలంలోని కొలనుపాక ఉన్నత పాఠశాలలో ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గుండాల మోడల్ స్కూల్‌కు చెందిన బాలుర కబడ్డీ జుట్టు పోటీలో ద్వితీయ బహుమతిని అందుకున్నారు. పోటీలలో పాల్గొన్న గుండాల మోడల్ స్కూల్ విద్యార్థులు సమన్వయంతో, పట్టుదలతో ఆడుతూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జట్టు సభ్యుల సమిష్టి కృషి, క్రమశిక్షణ మరియు శ్రమ ఫలితంగానే ఈ విజయాన్ని సాధించగలిగారని ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ విజయం పాఠశాలకు గౌరవాన్ని తీసుకురావడంతో పాటు ఇతర విద్యార్థులకు కూడా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అవకాశం ఇవ్వండి.. ప్రజల అవసరాలు తీరుస్తా..



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 06 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని 13 వ వార్డులో బిజెపి అభ్యర్థి వెంకట్ రెడ్డి శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని, 13వ వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే ప్రజల కనీస అవసరాలు తీరుస్తానని చెప్పారు. నారాయణఖేడ్ పట్టణంలో 13 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యేకంగా విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. గత పాలకుల వైఫల్యంతోనే వార్డు అభివృద్ధి కుంటుపడిందన్నారు. యువత ద్వారానే రాజకీయాల్లో మార్పు వస్తుందని అందువల్ల నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్స కార్యక్రమం హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 06:** మండలం నీర్నేముల గ్రామానికి చెందిన రాం శివకుమార్ వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి జినుకాల వసంత ప్రభాకర్, గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతి విద్యాసాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇంద్రపాల్ నగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 06:** గ్రామం ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ నకిరేకల్ మాజీ మండల చైర్మన్ సీనియర్ రాజకీయ నాయకుడు నేతి విద్యాసాగర్ ను ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శివ స్వాముల పడి పూజ్య కార్యక్రమం

### - శివనామ స్మరణతో మారుమోగిన హౌసింగ్ బోర్డ్ కాలనీ...

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పోచమ్మ గుడి సమీపంలో ఉన్న వినోద్ స్వామి నివాసంలో శివ స్వాముల పడి పూజ్య కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వేద మంత్రోచ్చారణల నడుమ పరమశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తారు. పూజా కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలశ పూజ, సంకల్పం నిర్వహించి శివలింగానికి పంచామృతాభిషేకం, జలాభిషేకం, విశేష అలంకరణ చేశారు. ఈ పూజా కార్యక్రమం అంతా సంప్రదాయబద్ధంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తరువాత శివ స్వాములు భక్తి భావంతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ భక్తులు చేపట్టిన భజనలు, కీర్తనలు వినోద్ స్వామి నివాసాన్ని శివనామ స్మరణతో మారుమోగించాయి. భక్తులు హరహర మహాదేవ, శరణు శరణు అయ్యప్ప వంటి నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. పూజా కార్యక్రమం అనంతరం శివ స్వాములు సంప్రదాయం ప్రకారం 12 మెట్లు వెలిగించి శరణు ఘోష పాడారు. ఈ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక



చైతన్యాన్ని పెంపొందించింది. అనంతరం పూజకు విచ్చేసిన శివ స్వాములు, భక్తులకు వినోద్ స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన శివ స్వాములు, అలాగే జహీరాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు పరమశివుడి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.

## తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**నల్లగొండ,ఫిబ్రవరి6( వెలుతురు):** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..

## బీజేపీకి భారీ ఎదురుదెబ్బ.. మాజి పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్ స్వామి బీఆర్ఎస్ గూటికి



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో బీజేపీ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మాజి బీజేపీ పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామితో సహా మొత్తం 25 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు ఆర్. సుభాష్ తదితరులు పాల్గొని కొత్తగా చేరిన నాయకులను గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు నమ్మకం పెరుగుతున్నందువల్ల ఇతర పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని, కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాట్లాడుతూ, బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ నుంచి కీలక నేత అయిన విశ్వనాథ్ స్వామి రాజీనామా, ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రానున్న మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామం బీఆర్ఎస్‌కు మరింత బలాన్ని చేకూర్చనుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## టాక్స్ లు ఫుల్... సౌకర్యాలు నిల్

**- ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ మోహిద్ పటేల్**



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 06 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో వివిధ వార్డులలో సౌకర్యాలు నిల్ టాక్సులు మాత్రం ఫుల్లుగా వసూలు చేస్తున్నారని నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి మోహిద్ పటేల్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో 12వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందుల గురించి ఎవరు కూడా



ఇంతవరకు కౌన్సిల్లో మాట్లాడలేదని 12వ వార్డు అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ప్రజల సమస్యలపై కౌన్సిల్లో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. అధికార పార్టీ గెలిస్తే అభివృద్ధి జరుగుతుందనుకుంటే గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణఖేడ్ పట్టణంలో చేసిన అభివృద్ధి ఏదని ప్రశ్నించారు.

## మాజీ మంత్రి హరీష్ రావు గారి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన నందారం నరసింహా గౌడ్, అనుచరులు..





**అమీన్పూర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ శ్రీ నందారం నరసింహా గౌడ్ తన అనుచరులతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారి నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

## 13వ వార్డును మురికిచెత్త రహితంగా అభివృద్ధి చేస్తా!

**- కులమతాలకు అతీతంగా వార్డు ప్రజలకు సేవ చేస్తా...**
**- మౌలిక సదుపాయాల కల్పనల కోసం మొదటి ప్రాధాన్యత...**
**- 13 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మొహమ్మద్ అమన్ గౌరీ...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
13 వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రాధాన్యత క్రమంలో పెద్దపీట వేసి పట్టణంలోనే మురికి, చెత్త రహితమైన వార్డు కోసం మూడంచెల ప్రణాళికతో కృషి చేస్తానని, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పురపాలక సంఘం ఎన్నికల్లో 13 వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలవడం జరిగిందని సీనియర్ నాయకులు అమన్ గౌరీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తానని, ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజలకు బలమైన ఆయుధమని, వారు ఓటుతో ఇచ్చే తీర్పుతో అభివృద్ధి ముడిపడి ఉంటుందని, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు 13 వ వార్డు అభివృద్ధి కోసం పని చేస్తానని, నేను ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు కోసం శయశక్తులు కృషి చేస్తూ నా జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తానని, ఈ నెల 11 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో నాకు ఎన్నికల సంఘం ద్వారా కేటాయించబడిన బ్యాట్ గుర్తుకు వార్డు ఓటర్లు ఓటు వేసి వార్డు అభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలని అభ్యర్థి అమన్ గౌరీ కోరారు.

## ఆరోగ్యమే అసలైన సంపద, ప్రజల సేవకే ఆధునిక వైద్యం

**ఎల్బీనగర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన Wellknol Medical Rehabilitation Center ను భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ గౌరవ గ్రహీత శ్రీ యం.వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి వారితో పాటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు ఘనంగా ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు







పాల్గొని విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకయ్య నాయుడు గారు మాట్లాడుతూ.. విద్యా మరియు వైద్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా మారాలని, పేదలకూ ధనికులకూ తేడా లేకుండా ఉచితంగా అందుబాటులో ఉండాలన్నారు. అలాగే యువత కాలానికి తగ్గట్టు కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభ్యసించి, సమాజంలో నాయకత్వ పాత్ర పోషించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, నాణ్యమైన పునరావాస వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన Wellknol Medical Rehabilitation Center ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజారోగ్యానికి ఇది కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కేంద్ర యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యజమాన్యం డా.స్వాతి ప్రత్తిపాటి, డా.సిద్ధార్థ్ సాయి మరియు కామినేని ఎండీ శశిధర్ గారు,=ూా ఏపీ ప్రాంత సంఘచాలక్ సుందర్ రెడ్డి గారు, బిజెపి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గారు,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి గారు,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు ప్రతిఫలం ఇదేనా? బాధతో బీజేపీకి గుడ్‌బై చెప్పిన ఎం. విశ్వనాథ్

**పార్టీలో న్యాయం లేదంటూ జిల్లా కౌన్సిల్ సభ్యత్వంతో పాటు పార్టీ సభ్యత్వానికి గుడ్‌బై...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. జహీరాబాద్ ప్రాంతానికి చెందిన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, మాజీ జహీరాబాద్ టౌన్ అధ్యక్షుడు ఎం. విశ్వనాథ్ పార్టీ సభ్యత్వానికి, జిల్లా కౌన్సిల్ సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన జిల్లా అధ్యక్షులకు లిఖితపూర్వకంగా రాజీనామా లేఖను అందజేశారు. పార్టీ సిద్ధాంతాలకు నిబద్ధంగా, ప్రజాసేవే లక్ష్యంగా పెట్టుకుని, వార్డు నంబర్ 37 పరిధిలో అనేక సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేశానని విశ్వనాథ్ పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటాల్లో ముందుండి పనిచేశానని వివరించారు. తన సేవలకు గుర్తింపుగా 202425 సంవత్సరానికి జహీరాబాద్ టౌన్ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పనితనానికి నిదర్శనమని తెలిపారు. అయితే, వార్డు నంబర్ 37కు సంబంధించిన పార్టీ టికెట్ విషయంలో తనను పూర్తిగా పక్కన పెట్టడం తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. స్థానికంగా తనకు ఉన్న ప్రజాదరణను, పార్టీ కోసం చేసిన నిరంతర సేవలను, అర్హతలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ పరిణామంతో పార్టీ లోపల న్యాయం జరుగుతోందనే నమ్మకం పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాభిమానంతో పాటు ప్రజాసేవ విలువలను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఇది భావోద్వేగంతో కాకుండా దీర్ఘకాల ఆలోచన తర్వాత తీసుకున్న బాధ్యతాయుతమైన నిర్ణయమని విశ్వనాథ్ స్పష్టం చేశారు.

ఈ రాజీనామా జహీరాబాద్ ప్రాంత బీజేపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన నిర్ణయం స్థానికంగా పార్టీ కార్యకర్తల్లో కలకలం రేపుతోంది. రానున్న రోజుల్లో ఆయన తదుపరి రాజకీయ నిర్ణయం ఏమిటన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## రామేశ్వరంబండలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరు

**కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం**
**-కాట సుధా శ్రీనివాస్ గౌడ్**





**ఇంద్రేశం వెలుతురు ఫిబ్రవరి 06:**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరంబండలో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు అభ్యర్థి నాగరాజు, 7వ వార్డు అభ్యర్థి రఘు, 8వ వార్డు అభ్యర్థి మల్లేశం, 9వ వార్డు అభ్యర్థి స్వామి గార్లకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## TMREISలో నాణ్యమైన విద్యతో మైనారిటీ విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు

**- షేఖాపూర్‌లో అవగాహన సమావేశం...**
**- రాష్ట్రవ్యాప్తంగా 204 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు...**
**- పాల్గొన్న సంయుక్త జిల్లా మెదక్ విజిలెన్స్ అధికారులు మహ్మద్ గౌస్ పాషా, జగదీశ్వర్ రెడ్డి...**

**జహీరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 06:**
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన అత్యుత్తమ శిక్షణను ప్రభుత్వం అందిస్తోందని సంయుక్త జిల్లా మెదక్ విజిలెన్స్ అధికారులు మహ్మద్ గౌస్ పాషా మరియు జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం షేఖాపూర్ గ్రామంలో TMREIS ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్మిషన్ అవగాహన శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 204 పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో మైనారిటీ విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు, కాపీలు, యూనిఫామ్‌తో పాటు అన్ని విద్యా అవసరాలు ఉచితంగా అందించబడుతున్నాయని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల విద్యాభివృద్ధికి ఈ పాఠశాలలను ఒక గొప్ప వరంగా అందించిందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దాలని మహ్మద్ గౌస్ పాషా కోరారు. గత విద్యా సంవత్సరంలో అల్గోల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి సుమారు 16 మంది విద్యార్థులు రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచిత ఎంబీబీఎస్ సీట్లు సాధించడం TMREIS విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎల్సీ సంగారెడ్డి దేవమ్ భూపతి, జిల్లా విద్యా సమన్వయకర్త ముహమ్మద్ వసీముద్దీన్ రాహి శుభాకాంక్షలు తెలిపారు. విజిలెన్స్ అధికారి జగదీశ్వర్ రెడ్డి, షేఖాపూర్ గ్రామ సర్పంచ్ ముహమ్మద్ చష్మద్దీన్, సదాశివపేట బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ముహమ్మద్ మొహసిన్, అల్గోల్ బాలికల పాఠశాల





ప్రిన్సిపల్ రుబీనా బేగం, కోహీర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షహనాజ్ బేగం, కోహీర్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ లియా ఫరీదా, బోగుమ్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కలీమ్ సిద్ధిఖీ జమీల్ (సీఈఓ ఇన్‌చార్జ్), డాక్టర్ మహమ్మద్ మహబూబ్, ముహమ్మద్ అస్లాం దర్ద్ కోహిరి, ముహమ్మద్ ఇస్మాయిల్, ముహమ్మద్ నసీరుద్దీన్ (జూనియర్ లెక్చరర్లు), శ్రీమతి రాజయ్య లక్ష్మి, శ్రీమతి ఫరా నాజనిన్, ముహమ్మద్ గౌసుద్దీన్ తాజ్, ముహమ్మద్ అతీక్ పీసీ, ముహమ్మద్ ఫైజ్ పీసీ, ముహమ్మద్ ఆరిఫ్, ముహమ్మద్ ఖాజా తదితరులు కార్యక్రమ ఏర్పాట్లలో కీలక పాత్ర పోషించారు.

## ఐదు మున్సిపాలిటీలలో ఎగిరేది గులాబీ జెండానే..

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి వార్డులో అభివృద్ధి**
**- రుద్రారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గూడెం మధుసూదన్ రెడ్డి..**

**పటాన్చెరు వెలుతురు ఫిబ్రవరి 06:**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని.. ప్రజలందరూ మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రారం గ్రామ పరిధిలోని ప్రతి వార్డులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. దొంగ హామీలు బూటకపు ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్లుగా ప్రజలను మోసగిస్తూనే ఉందని దుయ్యబట్టారు. ప్రజలకు మెరుగైన పరిపాలన కావాలంటే 11న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, బిఆర్ఎస్ అభ్యర్థులు బేగరి పాండు, వెంకటేష్, సాయిబాబు, వద్దే రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## చెరువు గట్టు హుండీ లెక్కింపు



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 6:**
శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును శనివారం రోజున లెక్కింపు చేయగా గుట్ట కింద అమ్మవారి హుండీ ఆదాయం. రూ.3,79,467/- లుగుట్ట పైన స్వామివారి హుండీ ఆదాయం. రూ.22,34,770/- లుమొత్తం 14 రోజులకు గాను రూ.36,14,237/- లు, అన్నదానం రూ.46,739/- లు వచ్చినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత సంవత్సరం 12 రోజుల హుండీ ఆదాయం రూ.16,45,100/- పోల్చి చూడగా గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం రూ.9,69,137/- లు వచ్చినట్లు అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, వారాల రమేష్, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, శివ సాయి సేవ సంఘం సభ్యులు, విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా, నార్కట్పల్లి బ్రాంచ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్మజాల లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు**



**గుండాల, ఫిబ్రవరి 6 (వెలుతురు):** గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో చండీరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను మాట్లాడుతూ రైతులు నేరుగా కొనుగోలు కేంద్రంలో కందులను అమ్ముకునే అవకాశం కలగడం వల్ల వారికి ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు మద్దతు ధరలు పొందడంలో,మధ్యవర్తుల సమస్యలు తగ్గించడంలో సహాయపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చండీరాణి యంపిఓ సలీం జిల్లా మండల సమైక్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక,సంఘ బంధం అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక,గురుకు రేవతి, డీపీఎం రవీందర్,సీసీ వెంకటేశ్వర్లు,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు గీతారాణి,అశ్విని, ఉపసర్పంచ్ కంచిగళ్ల మహేందర్,గ్రామ కార్యదర్శి రమేష్, రైతులు బాలకొమురయ్య శ్రీను, బాలస్వామి,యాదగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ మధు విధులు మరిచాడా?....

**- నలభై లక్షల రూపాయల రోడ్డు స్థలం కబ్జా. .. !**

**- అటు వైపు కన్నెత్తి చూడని సెక్షన్ ఆఫీసర్ మధు. ..!**

**- రోడ్డు కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తున్నది సెక్షన్ అధికారి మధు ఏనా. ..?**

**- రోడ్డు కబ్జా పై డీసీ చాముండేశ్వరి చర్యలు ఉంటాయా. ..?**



**కూకట్ పల్లి పిబ్రవరి 6 వెలుతురు:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఇంటి నెంబర్ :- 4-35-324, ఇంటికి అనుకోని ఎలాంటి అనుమతులు లేకుండ జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరపడమే కాకుండా నలభై గజాల రోడ్డు స్థలాన్ని దర్జాగా కబ్జా చేసుకొని అక్రమ నిర్మాణం చేస్తున్న, సెక్షన్ ఆఫీసర్ మధు అటువైపు చూడకపోవడం అంటేనే విధి నిర్వహణలో నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందనే అర్థం, ప్రభుత్వ ఆస్తులు రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కాపాడవలసిన బాధ్యత యూతమైన ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ, రోడ్డు కబ్జా అవుతున్న పట్టించుకోకుండా, అక్రమనిర్మాణ దారులకు సహకరించడం అంటే అక్రమార్కులతో చేతులు కలిపాడని అనేది బహిరంగ రహస్యం, మరి ఇలాంటి టౌన్ ప్లానింగ్ అధికారి మధు పై డీసీ చాముండేశ్వరి విచారణ జరిపి చర్యలు తీసుకుంటుందో లేదో వేచిచూడాలి...?

# గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకం...

**- రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి**





**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 06:** గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు. రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి గారి నేతృత్వంలో జిల్లా స్థాయిని ఆశా నోడల్ సమావేశం శుక్రవారం రోజున జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఆరోగ్య కార్యక్రమాలు అమలు మెరుగుపరచడం అందుబాటులో సక్రమంగా ఉండేలా చూడడం గర్భిణీశ్రీల ఔట్ పేషెంట్ల సంఖ్య పెంపొందించడం అత్యధిక ప్రమాద గర్భధారణ లను గుర్తించడం ఎం సి హెచ్ కార్డుల అప్డేట్ చేసి అవి అంగన్వాడీ ఏఎన్ఎం రికార్డులతో సరిపోయేలా చూడడం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచడం క్యాన్సర్ లక్షణాలను తొలి దశలోనే గుర్తించడం అంశాలపై విశృతంగా చర్చించారు అలాగే ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి మాతా శిశు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా ఆశా నోడల్ అధికారులు డిపిహెచ్ఎన్ఓ మన్మధమ్మ డెమో శ్రీనివాసులు మరియు ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ

**పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**

**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 06:** ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బీసీల ఓట్లు బీసీలే వేసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న దగ్గర బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ జనరల్ స్థానాలంటే కేవలం అవేవో అగ్రకులాలకు రిజర్వేషన్లు అన్నట్టు ఫీల్ అవుతున్నారని జనరల్ స్థానాలు వారికి అగ్రిమెంటు అన్నట్టు అన్ని పార్టీలు కూడా ఆ విధంగానే ఆలోచిస్తున్నాయని బీసీలంతా ఐక్యమై




మన యొక్క ఐక్యమత్యాన్ని చాటి జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ బంటు కవిత ఎస్పీ నాయుడు చిత్రం ఉమ గిరిజన సమాఖ్య



జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనాయక్ విజయలక్ష్మి శ్రీలత పార్వతి లవన్ కుమార్ వెంకటేష్ సందీప్ ఉష రేణుక గాయత్రి మౌనిక ప్రభంజన్ సందీప్ వసంత రాజు కుమారి శిల్ప తదితరులు పాల్గొన్నారు

# రెండున్నర ఏళ్లలో రమణారెడ్డి చేసింది శూన్యం

**- అభివృద్ధి నిరోధకుడు బిజెపి ఎమ్మెల్యే**

**- కాంగ్రెస్ తోనే కామారెడ్డి అభివృద్ధి**

**- కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో షబ్బీర్ సవాల్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతూరు) ఫిబ్రవరి 6** కామారెడ్డి ఎమ్మెల్యేగా రెండున్నర ఏళ్లలో బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి చేసింది శూన్యమని, రమణారెడ్డి అభివృద్ధి నిరోధకుడనీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ విమర్శించారు. అభివృద్ధి అంటే పారిపోవడమా అని ప్రశ్నించారు. కామారెడ్డి పట్టణంలోని 18, 41, 42, 43, 48, 49 వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృతమైన ప్రచారం నిర్వహించారు. దమ్ముంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండున్నర ఏళ్లలో కామారెడ్డికి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా? ప్రజలు నిలదీస్తుంటే



సమాధానం లేక తప్పించుకు తిరుగుతున్నారన్నారు. రోడ్లు వేయడం, డ్రైనేజీలు కట్టడం, నీటి సరఫరా చేయడం, పట్టణ పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్లు వేయడం అభివృద్ధి కాద మరి ఇంకేది అభివృద్ధి అడిగారు. ఎన్నికల్లో గెలిచి ప్రజలకు కనపడకుండా పారిపోవడమే మీ దృష్టిలో అభివృద్ధి నా మేము ఈ గడ్డపై చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం. ఆ ధైర్యంతోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నాం. కరప్షన్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదనీ మీ గత చరిత్ర అంతా అవినీతిమయం. దాన్ని నిరూపించే బాధ్యత మాది షబ్బీర్ అన్నారు. సాధ్యమైన పనులకి హామీ ఇస్తా అమలు చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఎవరైనా అవినీతికి పాల్పడితే, వెంటనే నా దృష్టికి తీసుకురండి. వారిని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద నిలబెట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాననీ షబ్బీర్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నామన్నారు. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని షబ్బీర్ అలీ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ జహీరాబాద్‌లో బీజేపీ ప్రచార హోరు

**- 1వ వార్డులో ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:** సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేసింది. పట్టణంలోని 1వ వార్డులో బీజేపీ అభ్యర్థి ఏం.అనిరుద్ రెడ్డి తరఫున నిర్వహించిన భారీ ఎన్నికల ప్రచారం ప్రజలను ఆకట్టుకుంది. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ హరీష్ ముఖ్యంగా పాల్గొని ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పార్టీ నాయకులు నరేష్ పాటిల్, జీవన్, వెంకట్, రషబ్, నిఖిల్, గురువు తదితర నాయకులు కూడా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూ స్థానిక సమస్యలు, అవసరాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక పాలన విధానం, మౌలిక వసతుల అభివృద్ధి, శుద్ధ తాగునీటి సరఫరా, మెరుగైన రహదారులు, ప్రజా సంక్షేమ పథకాల



అమలు వంటి అంశాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో జహీరాబాద్ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి బీజేపీ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రజా సమీక్షలో కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని, అవినీతి రహిత పాలన బీజేపీ ప్రత్యేకత అని నాయకులు స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధికి బీజేపీ స్పష్టమైన దృష్టి, ప్రణాళిక కలిగి ఉందని పేర్కొన్నారు. బీజేపీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ హరీష్ నేతృత్వంలో సాగిన ఈ ఎన్నికల ప్రచారానికి 1వ వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని పార్టీ శ్రేణులు వెల్లడించాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు భారీ మెజార్టీతో మద్దతు ఇస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 19వ వార్డు అభ్యర్థి రమణగోని శంకరయ్య కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**- ప్రజలను కోరిన బిజెపి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు**





**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 06:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం రోజున 19వ వార్డు అభ్యర్థి రమణగోని శంకరయ్య గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. 19వ వార్డు వద్ద దాటి ఏరియాలో ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలు అనగా మౌలిక వసతులు అయినటువంటి మంచినీటి సమస్య మురుగు కాలువల సమస్య విపరీతంగా ఉండి ప్రజలు దోమల తోటి ఈగలతోటి నానా ఇబ్బందులు పడుతున్నారు. దోమల వలన డెంగ్యూ మలేరియా జ్వరాలు వ్యాపించి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు ఇంతకుముందు గెలిచిన కౌన్సిలర్ ప్రజలను గాలికి వదిలేసి తన ఖజానా నింపుకున్నారు యొక్క కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందచేస్తున్న బిఆర్ఎస్ మండల నాయకులు: కొంపల్లి కిరణ్ గౌడ్,జనగాం వెంకన్న గౌడ్



**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 06:** మండల కేంద్రంలోని గంగోరిగూడెం గ్రామానికి చెందిన శవగోని వెంకటమ్మ నరసింహ కు మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారి సిఫారసుతో 17,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు అయ్యింది. అట్టి చెక్ ను స్థానిక బిఆర్ఎస్ మండల నాయకులు కొంపల్లి కిరణ్ గౌడ్,జనగాం వెంకన్న గౌడ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులతో కలిసి లబ్ధిదారుడికి అందచేయడం జరిగింది. గ్రామంలో ఎవరికి ఏ అపద ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముందు వరుసలో ఉండి ఆదుకుంటుంది అని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు వీరమళ్ళ ఈశ్వరయ్య గౌడ్,ఏనుగు నర్సిరెడ్డి,గోపగాని సైదులు గౌడ్,జనగాం జగతయ్య గౌడ్,గోపగాని అమరేందర్ గౌడ్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గోపగాని దిలీప్ గౌడ్,గోపగాని వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ 5, 6, 7, 8 వార్డు లలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో శుక్రవారం రోజున వార్డులు 5, 6, 7, 8 లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ అంశాలను ప్రస్తావించారు: ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత కొత్త విమానాశ్రయం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. గాంధీ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను టోపుడు బండ్ల తొలగింపుతో శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. INC, AIMIM, BRS పార్టీలు కలిసి MIM పార్టీని చైర్మన్ చేయడానికి కుట్ర చేస్తున్నాయని, AIMIM నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వధశాల (Slaughter House)ను పట్టణానికి 15 కి.మీ. దూరానికి తరలించామని, ఇప్పుడు కొన్ని పార్టీలు మళ్లీ పట్టణంలోకి తీసుకురావాలని చూస్తున్నాయని విమర్శించారు. గత BRS ప్రభుత్వం, ప్రస్తుతం INC ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB), ఓవర్ బ్రిడ్జ్ (ROB) పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. తాను కృషి చేసి ఇటీవలే రూ.109 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయించానని చెప్పారు. అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. విధవలు, వృద్ధులు తదితరులకు సంబంధించిన పెన్షన్ల పెంపు అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తానని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌కు బిజెపి ఎమ్మెల్యే, బిజెపి ఎంపీ ఉన్నారని, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా గెలుచుకునే చారిత్రాత్మక అవకాశం ఉందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ కౌన్సిలర్లకు ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలని కోరారు. బీజేపీ నాయకత్వంలోనే ఆదిలాబాద్ పట్టణం అన్ని వార్డ్స్ అభివృద్ధి చెందుతుందని, సీసీ రోడ్స్, డ్రైనేజి శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. చివరగా, ఆదిలాబాద్ భవిష్యత్తు, యువత ఉద్యోగాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పాయల్ శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.





# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి ఓటేసినట్టే

- వార్డు కౌన్సిలర్ ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యునిగా ఉండాలి
- నా పదవి త్యాగం వల్లే చండూర్ మున్సిపాలిటీ అభివృద్ధి
- చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**చండూర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టే అని గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు అన్నారు... శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు... మొదట మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి కోడి శ్రీనివాసులు తో కలిసి ప్రచారం చేశారు... ఆయా వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులని కలుపుకొని గడపగడప ప్రచారంతోపాటు కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం వల్లే చండూర్ మున్సిపాలిటీకి అభివృద్ధి నిధులు వచ్చాయని ఆరోజు మంజూరైన చండూరు పట్టణ ప్రధాన రహదారి మధ్యలోనే వదిలేస్తే రెండు సంవత్సరాలలో మళ్లీ నేనే దాన్ని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు... దేవుడు మనకు ఇచ్చిన శక్తిలోనే కొంత పేద ప్రజలకు సేవ చేయాలని మా తల్లి ఎప్పుడు చెప్తుండేదని తన మాతృమూర్తిని గుర్తు చేసుకుంటూ... ఆమె చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది పేదలకు సహాయం చేస్తున్నానన్నారు... ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తి తో సహాయం చేయాలని పిలుపునిచ్చారు... చండూరు మున్సిపాలిటీలో 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ దళితులను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఉదయం 10 గంటలకు మొదలైన ఎన్నికల ప్రచారం రాత్రి 9 గంటల వరకు కొనసాగింది.

# ఓసి ల హక్కుల సాధనకు 23 న ఓసి ల మహా ధర్నాకు చలో ఢిల్లీ..

## ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
ఓసి ల హక్కుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23 న ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్లో ఓసి జేఏసీ రాష్ట్ర ఉమ్మడి కరీంనగర్ , వరంగల్ జిల్లాల నాయకుల తో కలిసి ఈనెల 23 న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓసి ల మహా ధర్నా విజయవంతం చేయాలని ఓసి జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ ,పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి ఢిల్లి ప్రయాణ ఏర్పాట్లపై సమీక్షించి సమన్వయ కర్తలను నియమించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రకుల పేద సామాజిక వర్గాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులు , రైతులు , మహిళలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ విషయాల్లో జరుగుచున్న అన్యాయాన్ని పరిష్కరించుకునే దిశగా అన్ని వర్గాల ప్రజల పక్షాన దేశం నడి ఒడ్డున జరుగుచున్న ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగే విధంగా ఉంటుందని రామారావు తెలియజేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతుల్లేని 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండాలని, ఈడబ్లూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రస్తుతం 50 శాతం పెంచకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్లూఎస్ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సంపూర్ణంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పండించిన పంటలకు రైతే ధర నిర్ణయించే భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలని, రైతులకు రైతు భీమా వర్తించే పరిమితిని 70 సంవత్సరాలకు పెంచాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.. ఈ డిమాండ్ల ప్రతులను ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులకు పంపించామని తెలిపారు. ఈ ధర్నా లో ఢిల్లీలోని జే ఎన్ టీ యూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పక్కన ఉన్న ఫరీదా బాద్, యూపి ప్రాంతాల జాట్ నేతలు పాల్గొంటున్నట్లు హై ప్రొఫైల్ లెవల్ లో ధర్నా ప్రాంతం దద్దరిల్లి బోతుందని రామారావు వెల్లడించారు ఈ కార్యక్రమం లోఉమ్మడి కరీంనగర్ జిల్లా వెలమ సంఘం అధ్యక్షుడు జువ్వాడి వేణు గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాష్ రావు, ఓసి జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కా రెడ్డి నాయకులు గంద్ర సంపత్ రావు, బల్మూరి ప్రసాద్ రావు,వరంగల్ ఉమ్మడి జిల్లా ఐకాస నాయకులు చందుపట్ల నరసింహా రెడ్డి, జనగామ కరుణాకర్ రావు , శశిధర్ రెడ్డి, నాయకులు పీచర నరేందర్ రావు గంద్ర భాస్కర్ రావు, మిర్యాల భూపతి రావు, చీటి అశోక్ రావు కలకుంట్ల శ్రీపతి రావు ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొత్త కొండ రవీందర్ రావు, దేవరాజుల మనోహర్ శర్మ .ఉమ్మడి జిల్లా ఆర్య వైశ్య సంఘాల నాయకులు తాటి పల్లి రాజన్న ,అంచూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఇమంది గణేష్ ని ఆదరించండి..

- టిఆర్ఎస్ పార్టీని గెలిపించండి..
- యువకులు కార్పొరేషన్లో గళం విప్పాలి..






**భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు ఫిబ్రవరి 06:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55 డివిజన్లో ఇమంది గణేష్ కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో రవిచంద్ర మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు డబుల్ పీజీ చేసిన పట్టభద్రుడు ఇమంది గణేష్ ను గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరారు... కార్పొరేషన్ ఎన్నికల్లో టిఆర్ఎస్ జండా ఎగిరేటట్టు స్థానిక ప్రజలు సహకరించమని కోరారు. పదేళ్లపాటు సంక్షేమ పరిపాలనను ప్రజల కోసం అందించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. ఆయన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటా ఉన్నాయని మరొక్కసారి కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.. కానీ ప్రశ్నించాల్సిన ప్రజల ప్రభుత్వం ప్రజల పార్టీ అని చెప్పుకుంటున్న సిపిఐ ఒత్తులో భాగంగా కనీసం ప్రశ్నించే సాహసం కూడా చేయడం లేదు. కాబట్టి ఆలోచన చేయండి మోసంతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికైనా వాళ్లకి వంత పాడుతున్న సిపిఐ కైనా ఓటు వేస్తే అది పెద్ద నష్టమేనాను ఆయన అన్నారు. కాబట్టి ఆలోచన చేసి ఒక్కసారి ఈ మంది గణేష్ కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో యువనాయకత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి స్థానిక ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులందరూ పాల్గొన్నారు..

# కరీంనగర్ లో చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఓడిపోతుందని తెలిసే కరీంనగర్ కు సీఎం రాకుండా పారిపోయారు
- ఎంఐఎంకు కాంగ్రెస్ మేయర్ పదవి ఆఫర్
- ముస్లిం ఓట్ల కోసం కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందం
- గంగుల నీ ముఖం మోదీకి తెలుసా?
- కేంద్రం నిధులిస్తే... అవి మేమే తెచ్చామనడానికి సిగ్గు లేదా?
- కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?
- ఢిల్లీ నుండి గల్లీకి నిధులు తెచ్చే దమ్ము బీజేపీకే ఉంది
- కరీంనగర్ 10, 11 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...







**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఈ సమాచారం రావడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఘోర ఓటమి తథ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మేయర్ పదవి ఇచ్చేందుకు లోపాయికారీ ఒప్పదం చేసుకుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్రం నుండి నిధులు తెచ్చి నేను అభివృద్ధి చేస్తే... మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆ నిధులు తామే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. “గంగులా నేనడుగుతున్నా... నువ్వెవరో మోదీకి తెలుసా? నీ ముఖం ఎన్నడైనా చూసిండా? బీఆర్ఎస్ అడిగితే నిధులిస్తారా? బీజేపీ అడిగితే నిధులిస్తారా? అసలు అవన్నీ కేంద్ర నిధులా కాదా?”అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున సాయంత్రం 10, 11, 55, 37, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, గుగ్గిళ్లపు మంజులా రమేశ్, కోడూరి ఏపీపీ చంద్ర టింకు, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..... మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఇయాళే నిద్ర లేచినట్లుంది. కేంద్ర నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయించి నేను బుక్ లెట్ ఇంటింటికీ పంపిస్తుంటే... వాళ్లకు భయమేసి ఇప్పుడు కరపత్రం కొట్టించి మేమే కేంద్రం నుండి నిధులు తెచ్చారని చెప్పడం సిగ్గు చేటు. నేనడుగుతున్నా... గంగులా.. నీ ముఖం మోదీకి తెలుసా? నిన్ను గుర్తుపడతారా? బీజేపీ కాకుండా బీఆర్ఎస్ అడిగితే నిధులు ఇస్తారా?... మోదీ నన్ను పిలిచి శభాష్ అని అభినందించి కరీంనగర్ కు అడిగిన నిధులు ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కూడా కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్ల నిధులు వచ్చి రడీగా ఉన్నయ్. నేను నిధులు తెస్తే... గంగుల కమలాకర్ మనుషులు కబ్జాలు చేయడం తప్ప చేసిందేమి లేదు. పేదోళ్ల జాగాలు కబ్జా చేయించిన 9 మంది కార్పొరేటర్లను నేనే జైల్లో వేయించా. 10వ వార్డులో ఉన్న వ్యక్తి కూడా కబ్జా చేస్తే జైలుకు పంపాలని అనుకుంటే మానవత్వంతో వదిలేయాలని డి.శంకరన్న కోరితే వదిలేసిన. అట్లాంటి కబ్జాకోర్లను గెలవనిద్దాం. కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పూర్తిగా చేతులెత్తేసింది. ఈ విషయం తెలియడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండిలో మీటింగ్ పెట్టి అటు నుండి అటు పారిపోయిండు. ఇగ ఇక్కడున్న కాంగ్రెస్ నేతల గురించి చెప్పాల్సిన పనే లేదు. అట్లాంటి పార్టీకి ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? పేదలకు ఇండ్లు ఇచ్చారా? మహిళలకు రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.6 వేలు ఇచ్చారా? పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే ఇంటి పన్ను, నల్లాపన్ను సహా అన్ని రకాల పన్నులు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడతారు. ఆఖరికి రోడ్డుపై నడవాలంటే కూడా పన్నులు బాదుతారు జాగ్రత్త.

# నేను ముస్లింలకు వ్యతిరేకం కానేకాదు..

# ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకం

- మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలన్నింటికీ ముస్లింలు లబ్దిదారులే
- మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే ఢిల్లీ నుండి అధిక నిధులు తీసుకొస్తా...
- నా చిన్నప్పుడు ఇక్కడే టైర్ ఆట ఆడేటోడిని....
- నేను పుట్టిన వాడలో చాలా పనులు చేసిన... ఇంకా రూపు రేఖలు చేస్తా
- కోడూరి రవి నాకు ఆప్తుడు...ఆయన కొడుకును ఆశీర్వదించండి
- డి.శంకర్ నన్ను ఎంతో ప్రోత్సహించారు
- 10వ డివిజన్ ను దత్తత తీసుకుంటా...గెలిపిస్తే రూపురేఖలు మారుస్తా
- బీజేపీ అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించండి
- కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
తాను ముస్లింలకు వ్యతిరేకం కానే కాదని, ముస్లింలను వెనుకబాటుకు గురిచేస్తున్న ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకినని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటిలోనూ ముస్లింలు లబ్దిదారులుగా ఉన్నారని చెప్పారు. కావాలని ఎంఐఎం, కాంగ్రెస్ వంటి పార్టీలు రాజకీయ లబ్ది కోసం ముస్లింలను రెచ్చగొడుతూ వెనకబాటుకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని పాతబజార్, కాపువాడ ఏరియాల్లో 55, 37 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు గుగ్గిళ్లపు మంజుల రమేశ్, గూడూరి ఏపీపీ చంద్ర లను గెలిపించాలని అభ్యర్థిస్తూ బండి సంజయ్ కుమార్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడికి వేలాదిగా తరలివచ్చిన ప్రలను చూడగానే....బండి సంజయ్ తాను చిన్నప్పుడే పాతబజార్, కాపువాడలోనే పుట్టి పెరిగానంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. “నా చిన్నప్పుడు ఈ గల్లీగల్లీలో తిరిగి టైర్ ఆట ఆడేటోడిని. అద్దెకు సైకిల్ తీసుకుని తొక్కేటోడిని. ఇక్కడున్న కోడూరి రవి అన్న నాకు ఆప్తుడు. గుగ్గిళ్ల రమేశ్ సంగతి మీకు తెలిసిందే”అని వ్యాఖ్యానించారు. అక్కడున్న ముస్లింలను ఉద్దేశించి “నేను, బీజేపీ ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం కాదు. కానీ ముస్లింలను భయపెట్టి వాళ్ళను కంట్రోల్లో పెట్టుకునే ఎంఐఎంను మాత్రం వ్యతిరేకిస్తా. ముస్లింలలో కూడా చాలా పేద వాళ్ళు ఉన్నారు. మోడీ సర్కార్ వాళ్లకు ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టింది. సంక్షేమానికి పాటుపడింది. మోదీ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలతో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. పేదరికంలో ఉన్న ముస్లింలకు కచ్చితంగా నా వంతు సహకారం అందిస్తాను. ముస్లిం మహిళల బాధలు చూసి ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసినం.”అని భరోసా ఇచ్చారు. “కోడూరి రవి నాకు అత్యంత సన్నిహితుడు. అతను ఇక్కడ అందరితో కులమతాలకతీతంగా కలిసి ముస్లింలతో కూడా మంచిగా ఉండేవాడు. అందుకనే నేను.. రవన్న కుమారుడు కేపీపీ చంద్ర టింకును అభ్యర్థిగా నిలబెట్టాను. అదేవిధంగా గతంలో డిప్యూటీ మేయర్ గా పనిచేసిన గుగ్గిళ్లపు మంజుల రమేష్ గారిని కూడా మీరు ఆశీర్వదించాలి.”అని విజప్తి చేశారు.
అంతకు ముందు నగరంలోని వినాయక్ నగర్ ఆ తరువాత విద్యానగర్ ట్యాంక్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో పాల్గొన్న 10, 11, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.
10వ వార్డును నేనే దత్తత తీసుకుంటా...అభివృద్ధి చేసి చూపిస్తా వినాయక్ నగర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ “మాజీ మేయర్ డి.శంకర్ అన్న నాకు ఆప్తుడు. 2000 సంవత్సరం నుండి నన్ను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. డి.శంకర్ లేకుంటే అర్బన్ బ్యాంకు ఉండేదే కాదు... అర్బన్ బ్యాంకులోని పైసలను దోచుకోవాలని చూస్తే అడ్డుకున్న వ్యక్తి డి.శంకర్, పేదలకు రుణాలిచ్చి ఆదుకున్న వ్యక్తి. డి.శంకర్ ను పోటీ చేయాలని నేనే రిక్వెస్ట్ చేసిన. ఇకపై 10వ డివిజన్ ను నేనే దత్తత తీసుకుంటా. శంకరన్న వంటి మంచి వ్యక్తిని కార్పొరేటర్ గా బంపర్ మెజారిటీతో గెలిపిస్తే ఈ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా.”అని చెప్పారు. “20- 30 ఏళ్ల నుంచి ఒక పెద్ద సమస్యగా ఉన్న కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు ను స్మార్ట్ సిటీ లోనే నిర్మించాం. అసలు ఈ రోడ్డు బాగుపడుతదా అని ఇక్కడ ప్రజలు ఎన్నోసార్లు బాధపడ్డారు. అలాంటి రోడ్డును మోదీగారు ఇచ్చిన నిధులతో బాగుపరిచి మీకు మేలు చేశాం. న్యూ శ్రీనగర్ కాలనీకి కొత్త రోడ్డు వేశాం. ఫకీర్ వాడకు కొత్త రోడ్డు వేశాం. మహాలక్ష్మి టెంపుల్ కి కొత్త రోడ్డు వేశాం. గౌతమి నగర్ కు వాటర్ సప్లై ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయించాం.”అని చెప్పారు. కట్టరాంపూర్- కోతి రాంపూర్ రోడ్డు మధ్యలోకి పోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, కేంద్రం ఇచ్చిన నిధులను డైవర్ట్ చేసి కాంట్రాక్టర్లకు బిల్లు ఇవ్వక పోవడం తో పనులు నిలిచిపోయాయని విమర్శించారు. “బీజేపీకి మేయర్ పీఠం అప్పగించిన వెంటనే డివిజన్లలోని మిగిలిన రోడ్లను .. డ్రైనేజీల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్నారు.

***విద్యా నగర్ ట్యాంకు వద్ద....***

శ్రీహరి నగర్ మొదలుకొని విద్యానగర్ వరకు స్మార్ట్ సిటీ నిధులతో కొత్త రోడ్డు వేసిన. సెయింట్ జాన్ స్కూల్ నుంచి యూనివర్సిటీకి వెళ్లే రహదారి ఎంత బాగుందో మీరందరూ చూస్తూనే ఉన్నరు. కేంద్రంలోని మోదీ సర్కారు నిధులతోనే ఇవన్నీ చేసినం. అమృత్ 1లో వచ్చిన 132 కోట్లతో శాతవాహన యూనివర్సిటీలో అతి పెద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఏర్పాటు చేసిన. దానిద్వారానే ఈ డివిజన్ లో తాగు నీటిని అందిస్తున్న. 21 వ డివిజన్లో 40చోట్ల కేంద్ర నిధులతోనే అంతర్గత రోడ్లు సిసి రోడ్లు ఏర్పాటు చేసినం. ఇటు ..స్పెన్సర్ రోడ్డును బాగు చేసినం. నగర ప్రజలకు ఫుడ్ కోర్టును శాతవాహన యూనివర్సిటీ రోడ్ లో ఏర్పాటు చేయడానికి స్మార్ట్ సిటీ నిధులు ఖర్చు పెట్టాం. హరి హర నగర్ విద్యానగర్ శ్రీరామ్నగర్ లో కొన్ని రోడ్లు వేసాం మిగతావి త్వరలో వేస్తాం. కురుమ వాడలో స్మశాన వాటికను అభివృద్ధి చేశాం. పోలింగ్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ) నుంచి తాగు నీటి సప్లై కొంచెం ఇబ్బందికరంగా ఉంది. దానిని త్వరలో తొలగిస్తాం బిజెపి మేరవగానే మిగతా పనులను పూర్తి చేస్తాం. ఈ రెండు డివిజన్లో డ్రైనేజీలన్నింటిని పూర్తి చేయిస్తాం.

# కేంద్ర మౌనంతో తెలంగాణలో ఆందోళన



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:** భారత్‌అమెరికా మధ్య జరిగినట్లు చెబుతున్న వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్ర ప్రభుత్వం పాటిస్తున్న మౌనం తెలంగాణ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా విమర్శించారు. ఒప్పందం జరిగిందంటూ ప్రకటనలు వస్తున్నా, ఇప్పటివరకు ఒక్క అధికారిక పత్రం కూడా ప్రజల ముందుకు రాలేదన్నారు. "వీశీఖ ఎక్కడ? టారిఫ్‌ల వివరాలెక్కడ? రైతులు, చిన్న వ్యాపారులు, ఐటీ రంగ డేటా భద్రతకు రక్షణ ఎక్కడ?" అంటూ ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన హైదరాబాద్ స్టార్టప్‌లు, నల్లగొండసూర్యాపేట రైతులు, పాల ఉత్పత్తిదారులు, మీవీజు కార్మికుల భవితవ్యం ఎవరి ప్రయోజనాల కోసం తాకట్టు పెడుతున్నారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు బహిరంగంగా మాట్లాడుతుంటే భారత ప్రధాని మాత్రం మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ఒప్పందాలను రహస్యంగా కుదుర్చుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ డీల్ వల్ల రైతులకు నష్టం జరిగితే, చిన్న పరిశ్రమలు మూతపడితే, యువత ఉపాధి కోల్పోతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె నిలదీశారు. నిజంగా దేశానికి లాభమైతే ఒప్పంద పాఠ్యాన్ని తక్షణమే బహిర్గతం చేసి పార్లమెంట్‌లో విస్తృత చర్చ జరపాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలను బలి పెట్టే ఏ నిర్ణయాన్నీ కాంగ్రెస్ పార్టీ అంగీకరించదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని డా. రేఖ స్పష్టం చేశారు.

### ప్రధాన డిమాండ్లు

- భారత్‌అమెరికా ట్రేడ్ ఒప్పందం పూర్తి వివరాలు వెంటనే విడుదల చేయాలి
- రైతులు, మీవీజులకు స్పష్టమైన రక్షణ హామీ ఇవ్వాలి
- పార్లమెంట్ లో ప్రజాపర చర్చ జరగాలి
- తెలంగాణ ఆర్థిక ప్రయోజనాలకు చట్టబద్ధ భరోసా కల్పించాలి

# పక్కా ప్లాన్‌తో గులాబీ వ్యూహం

**హైదరాబాద్, ఫిబ్రవరి6(వెలుతురు)** పురపోరుతో మళ్లీ గాడిన పడి పూర్వవైభవం దిశగా సాగాలని భారత రాష్ట్ర సమితి ఆశాభావంగా వెళ్తోంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు దక్కించుకోవాలని గులాబీ పార్టీ భావిస్తోంది. బాకీ కార్డుల ద్వారా కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇందుకోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు పార్టీ తరపున సమన్వయకర్తలను కూడా నియమించారు. పెద్దపెద్ద సమావేశాలు, రోడ్ షోలు లేకుండా స్థానికంగానే ప్రచారం నిర్వహించాలని బీఆర్?ఎస్ నిర్ణయించింది.వరుస ఎన్నికల్లో ఓటమితో ఇబ్బంది పడుతున్న భారత రాష్ట్ర సమితి ఇటీవలి పంచాయతీ ఎన్నికల ఫలితాలతో కాస్త హుషారుగా కనిపిస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో నాలుగు వేలకు పైచిలుకు స్థానాలు పార్టీ మద్దతు దారులు గెలుపు పొందారని అంటున్న బీఆర్?ఎస్ అదే ఉత్సాహంతో పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగుతోంది. ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో మెరుగైన సంఖ్యలో స్థానాలే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు, ఇన్చార్జులు పార్టీ జిల్లా అధ్యక్షులతో హరీశ్ రావు, కేటీఆర్?లు సమావేశమయ్యారు.ఆయా పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకత గురించి వారికి పూర్తిస్థాయిలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు పంచాయతీ ఎన్నికలే నిదర్శనంగా బీఆర్?ఎస్ అభివర్ణిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉంటుందని సద్వినియోగం చేసుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ చేరికలపై కూడా గులాబీ పార్టీ దృష్టి సారించింది. స్థానికంగా మంచి పేరు, రాజకీయంగా బలం ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుంటున్నార లోక్?సభ ఎన్నికలకు ముందు పార్టీని వీడి బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతి ఒక్క వార్డులోనూ బరిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పార్టీ ఒక్క వార్డును కూడా ఏకగ్రీవం చేసుకోకుండా చూడాలని అధిష్టానం స్పష్టం చేస్తోంది. అభ్యర్థిత్వాల ఎంపిక విషయంలోనూ పూర్తి జాగ్రత్తగా ఉండాలని గెలుపే ప్రాతిపదికన ఖరారు చేయాలని దిశానిర్దేశం చేస్తోంది. ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఆశావహులు ఉన్నచోట అవకాశం రాని వారిని బుజ్జగించి, రెబెల్స్?కు ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రణాళికలు వేస్తోందిఎన్నికలు జరుగుతున్న పురపాలికల్లో ప్రత్యేకంగా సమన్వయకర్తలను పార్టీ నియమించింది. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ వారి సమన్వయంతో జరిగేలా, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధిష్టానానికి చేరవేసేలా ఈ ఏర్పాటు చేశారు. స్థానిక నేతలను సమన్వయం చేయడంతోపాటు అభ్యర్థుల ఎంపిక, నామినేషన్లు, ప్రచారం, వ్యూహం లాంటి వాటిలో సమన్వయకర్తలు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బాకీ కార్డుల ద్వారా మున్సిపల్ ఎన్నికల ప్రచారం కొనసాగించాలని బీఆర్?ఎస్ తీర్మానించింది. ఇందులోభాగంగా శాసనసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యాలు ప్రశ్నిస్తూ ఇంటింటికీ బాకీ కార్డులు పంపిణీ చేయనున్నారు. 25 నెలల కాంగ్రెస్ పాలనలో ఎవరికి ఎంత బాకీ పడ్డారో అందులో ముద్రించారుఇదే సమయంలో పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు నాయకత్వం సూచించింది. పూర్తిగా జిల్లాస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. పెద్దపెద్ద సభలు, సమావేశాలు, రోడ్ షోలు లేకుండా ప్రతి ఓటరును కలిసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించేలా వ్యూహాలు రచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా రానున్న శాసనసభ ఎన్నికలకు మార్గం సుగమమం చేసుకోవాలని బీఆర్?ఎస్ భావిస్తోంది. కేసీఆర్?ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలంటే ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకొంది.

# పిపిపి విధానంలో కుంకుమసాగు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి6(వెలుతురు)** పిపిపి మోడల్ కింద లంబసింగిలో పెద్ద ఎత్తున కుంకుమ పువ్వును పండించడానికి కంపెనీలకు అనుమతించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల పనితీరును సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక గిరిజన వర్గాల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు పిలుపునిచ్చారు. "స్థానిక గిరిజన వర్గాల భాగస్వామ్యంతో పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) మోడల్ కింద లంబసింగిలో పెద్ద ఎత్తున కుంకుమ సాగును చేపట్టడానికి సిద్ధంగా ఉన్న కంపెనీలకు అనుమతి ఉంటుంది" అని చంద్రబాబు ప్రకటనలో తెలిపారు.ఆంధ్రా కశ్మీర్‌గా పిలుచుకునే లంబసింగి, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మండలంలోని ఒక చిన్న గ్రామం. లంబసింగి ఇప్పటికే కాఫీ, మిరియాలు మరియు స్ట్రాబెర్రీ పంటలను పండిస్తోంది. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సాగును అభివృద్ధి చేయాలని, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలతో పాటు అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అరటి ఉత్పత్తిలో దక్షిణాది రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ, ఎగుమతుల్లో లోపం ఉందని ముఖ్యమంత్రి గమనించారు. దానిపై ప్రధానంగా దృష్టి పెట్టి ఎగుమతులను పెంచాలని అధికారులకు సూచించారు. ఆక్వాకల్చర్ గురించి ఆలోచిస్తూ, ఆక్వాకల్చర్ కార్యకలాపాల నమోదు తప్పనిసరి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద సహజ వ్యవసాయ కేంద్రంగా మార్చడానికి చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మించడానికి కూడా చంద్రబాబు ఓకే చెప్పారు. డిజి రైతుబజార్ యాప్, వ్యవసాయ యంత్ర పరికరాలు అందించేందుకు ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు 18 లక్షల మందికిపైగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని దాన్ని నాలుగేళ్లలో 50 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రకృతి ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సౌకర్యాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు చంద్రబాబు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం వేళ రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా, అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

# అరవ బలిపశువు అయ్యారా...

**కడప, ఫిబ్రవరి6(వెలుతురు)**



రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం వెనక కుట్ర జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. అరవశ్రీధర్ చేసింది తప్పే. వివాహిత మహిళతో సంబంధాన్ని కొనసాగించడాన్ని ఎవరూ అంగీకరించరు. అలాగే మహిళ కూడా ఎమ్మెల్యే కావడంతో అరవ శ్రీధర్ అంటే ఇష్టపడి దగ్గరయ్యారు. అయితే వీరు విడిపోవడానికి అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అరవ శ్రీధర్ వ్యవహారంపై లైంగిక వేధింపులు రావడంతో జనసేన పార్టీ వెంటనే త్రిసభ్య కమిటీని నియమించింది. నిన్న విచారణ కూడా పూర్తి చేసింది. నివేదిక ఏమిస్తుందన్నది చూడాలి. అయితే అరవ శ్రీధర్ వ్యవహారంలో కొత్త కోణం బయటపడుతుంది. ఎస్సీ యువకుడు కావడంతో కొందరు కావాలనే తమ పట్టు నుంచి జారి పోతారని భావించి ఇద్దరి మధ్య గ్యాప్ క్రియేట్ చేశారంటున్నారు.జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై పోలీసు కేసు కూడా నమోదయింది. ఓ మహిళా ఉద్యోగి లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం సంచలనం కలిగించింది. మరొకవైపు అరవ శ్రీధర్ ను సదరు మహిళ పాతిక కోట్ల రూపాయలు డిమాండ్ చేసి బెదిరించిందని ఆరోపణలు కూడా వినిపించాయి. ఓ మహిళ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసినా అరవ శ్రీధర్ పై కేసు నమోదు చేయలేదని విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఎట్టకేలకు అరవ శ్రీధర్ పై కేసు నమోదైంది. తిరుపతి జిల్లా ఎస్పీకి ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కూడా ఈ కేసులో దర్యాప్తును వేగంగా కొనసాగించి వాస్తవాలు బయటకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి.అయితే సాధారణంగా ఎస్సీ నియోజకవర్గం అంటే అగ్ర కులాల పెత్తనం ఉంటుంది. దాదాపు అన్ని ఎస్సీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అదే పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ ఎస్సీ ఎమ్మెల్యేలపై అగ్రవర్ణాల నేతల పెత్తనం ఎక్కువగా కనపడేది. కొందరు ధైర్యంగా ఎదురుతిరుగుతారు. చాలా మంది ఎమ్మెల్యే పదవి చాలు అని మౌనంగా ఉంటారు. అరవ శ్రీధర్ కు రైల్వే కోడూరులో అసలు పనే లేదట. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అసలు పెత్తనం చేసేది మాత్రం టీడీపీకి చెందిన నేతగా చెబుతున్నారు. అతని కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతుంది. ఇద్దరు కలసి ఉండాలని భావించినా ఆ మహిళ అరవ శ్రీధర్ కు తోడుగా ఉంటే తమ పనులు చెల్లుబాటు కావని భావించి ఇద్దరినీ దూరం చేశారంటున్నారు. తొలి నుంచి అరవ శ్రీధర్ ఆ కుటుంబానికి సేవకుడిగానే ఉంటున్నారన్నది టాక్.గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రైల్వే కోడూరు నియోజకవర్గం అభ్యర్థిగా యనమల భాస్కరరావును బహిరంగంగానే ప్రకటించారు. యనమల భాస్కర్ రావు స్వతంత్రంగా ఆలోచించే వ్యక్తి కావడంతో అతను ఎమ్మెల్యే అయితే తమ పనులు సాగవని భావించి టీడీపీ నేత ఒకరు చక్రం తిప్పి చివరి నిమిషంలో వైసీపీలో ఉన్న అరవ శ్రీధర్ ను జనసేనలోకి చేర్పించి టిక్కెట్ ఇప్పించారంటున్నారు. అరవ శ్రీధర్ ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన, ప్రభుత్వ కార్యక్రమాల్లోనైనా నాలుగో స్థానంలోనే ఉంటారని చెబుతున్నారు. ఆ టీడీపీ నేత కుటుంబంలోని ముగ్గురు ముందు వరసలో ఉంటారు. పనిపాటా లేక ఈ యువతికి దగ్గరయ్యారన్నది అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది. ఆ యువతి చదువుకున్నది కావడంతో తమకు ఇబ్బందిగా మారుతుందని భావించి టీడీపీ నేత ఇద్దరినీ దూరం చేయడంతోనే ఈ వివాదం రచ్చకెక్కిందంటున్నారు.

# రేవంత్ సర్టిఫికేట్ ఉపసంహరించుకోవాలి

**హైదరాబాద్ ఫిబ్రవరి6(వెలుతురు)** రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికేట్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని హార్వర్డ్ యూనివర్సిటీకి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ-మెయిల్ పంపించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రిపై లేనన్ని 89 క్రిమినల్ కేసులు రేవంత్ రెడ్డిపై ఉన్నాయని వెల్లడించారు. 'ఓటుకు నోటు' కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్గా దొరికి, 50 రోజులు జైలులో గడిపిన చరిత్ర రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ప్రస్తుత పాలనలో పలు కుంభకోణాలకు పాల్పడుతూ, తెలంగాణ ప్రజలపై రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకుంటున్నారని ఆరోనించారు. రాజకీయ ప్రత్యర్థులపై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం ఒక ముఖ్యమంత్రికి తగదని మండినడ్డారు. 21వ శతాబ్దానికి రేవంత్ రెడ్డి ఏమాత్రం పనికిరారని, రాతియుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండరని ఎద్దేవా చేసారు.

# రాజ్యసభకు చిరంజీవి...?

**విజయవాడ, ఫిబ్రవరి6(వెలుతురు)**



ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే జరిగే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. గతంలో కూడా చిరంజీవి విషయంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. వైసిపి కూడా చిరంజీవిని రాజ్యసభకు ప్రమోట్ చేయాలని ప్రయత్నించినట్లు ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు మరోసారి పవన్ చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

## - డీఎస్పీ వెంకటేశ్వర్లు

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి6(వెలుతురు)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని మహబూబ్నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రచార నిమిత్తం వినియోగించే వాహనాలకు సంబంధించి ముందుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి. తరువాత డిఎస్పీ కార్యాలయం, మహబూబ్నగర్ లో మైక్ పర్మిషన్, ర్యాలీ పర్మిషన్ మరియు బహిరంగ సభలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా వాహనాలు, మైక్లు, ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించరాదని, అలాగే అభ్యర్థులు



ఎవరు కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకూడదని డిఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు గుర్తించిన యెడల, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థులందరూ ఎన్నికలు శాంతియుతంగా, నిబంధనల ప్రకారం జరిగేలా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.




# సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస




టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

# ఓటిటిలోకి అవార్డు ఫిలిమ్ సబర్ బోండా

'సన్‌డ్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్' (యూఎస్) లో ప్రదర్శితమై, విజేతగా నిలిచిన చిత్రం 'సబర్ బొండా'. ఈ అవార్డు సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. 'నెట్‌ఫ్లిక్స్' ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైన తొలి మరాఠీ సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'క్యాక్టస్ పియర్స్' టైటిల్‌తో మరాఠీలో రూపొందగా.. సన్‌డ్యాన్స్ చిత్రోత్సవంలో 'సబర్ బొండా' పేరుతో ప్రదర్శించారు. ఈ సినిమాని భూషణ్ మనోజ్, సురాజ్ సుమన్ ప్రధాన పాత్రల్లో రోహన్ పరశురామ్ తెరకెక్కించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు స్వలింగ సంపర్కుల కథగా ఈ సినిమా రూపొందింది. తండ్రీకొడుకుల సెంటిమెంట్‌కూ ఇందులో ప్రాధాన్యం ఉంది. గతేడాది జనవరిలో అవార్డు దక్కించుకున్న ఈ సినిమాని 'గోథెన్‌బర్గ్ ఫిల్మ్ ఫెస్టివల్'లోనూ ప్రదర్శించారు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైంది. టాలీవుడ్ హీరో రానాకు చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ డిస్ట్రిబ్యూట్ చేయడం విశేషం.




# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.



# మాదక ద్రవ్యాల ప్రభావంతో.. అల్లుకున్న యుఫోరియా

ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది.చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల ముఠాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపోయారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మనసుల్ని కదిలించేలా ఉంటాయి.




# అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

## ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు




యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేన్గ ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# 11న ఓటిటిలోకి అనగనగా ఒక రాజు

ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షీ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.



# మిర్చిరైతులకు మంచి రోజులు

## - వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం



**వరంగల్,ఫిబ్రవరి6( వెలుతురు):**
మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

## - యధాతథంగా ద్రవ్యపరపతి విధానం
## - ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా




**ముంబై,ఫిబ్రవరి6( వెలుతురు):**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శు క్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

## - ముగ్గురు మావోయిస్టుల మృతి



**రాయపూర్, ఫిబ్రవరి6(వెలుతురు)**
మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ÷ూఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

## ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత




**చెన్నై,ఫిబ్రవరి6( వెలుతురు):**
మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్ను దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# పులి జాడ కోసం వెదుకులాట

## - కెమెరా ట్రాప్స్.. థర్మల్ డ్రోన్‌లతో పరిశీలన
## - నిడిగొండ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి

**జనగామ,ఫిబ్రవరి6( వెలుతురు):**
మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయలుదేరిన మగ పులి లింగాలఘణపురం మండలం కుందారం శివారుకు చేరుకున్నట్లు అటవీశాఖాధికారులు గుర్తించారు. బుధవారం రాత్రి కుందారం శివారులో సంచరించినట్లు స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ వణ్యప్రాణుల సంరక్షణా విభాగానికి సమాచారాన్ని చేరవేశారు. దీంతో గురువారం నాడు కుందారం చేరుకున్న అటవీశాఖాధికారులు పులి తిరిగిన ప్రదేశాన్ని పాదముద్రల (పగ్ మార్క్స్) ఆధారంగా పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు నిర్ధారించారు.




÷ఔబ్ధీ÷తి.తూణవారం పదిరోజులుగా యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా రెండు రోజుల కిందట జనగామ జిల్లాలోకి ప్ర వేశించింది. మొదట బచ్చన్నపేట మండలంలోకి ప్రవేశించి తిరిగి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు, శారాజీపేట మీదుగా జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ నుంచి బుధవారం నాటికి కుందారం శివారులోకి ప్రవేశించింది. అప్పటికే పగ్‌మార్క్స్ ద్వారా పులి ట్రాకర్‌ను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కచ్చితమైన కదలికలను తెలుసుకునేందుకు కెమెరా ట్రాప్స్, థర్మల్ డ్రోన్స్‌తో అన్వేషిస్తుండటం గమనార్హం. కాగా, పులి సంచారం నేపథ్యంలో జిల్లా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి ఎక్కడి నుంచి ఎటు వైపు వెళ్తుందో అర్థంకాక బావుల వద్ద ఉన్న డెయిరీ ఫామ్‌లు, పాడిగేదెలతో పాటుగా ఇతర ప శువులను కాపాడుకునేందుకు రైతులు కంటిమీద కును కు లేకుండా అష్టకష్టాలు పడుతున్నారు. అయితే కుందారం మీదుగా రఘునాథపల్లి మండలం నిడిగొండ వైపుకు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి నిర్ధారించారు. మరోవైపు పులికి ఎలాంటి హాని కలగకుండా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోకుండా సురక్షితంగా పులిని బంధించేందుకు అటవీశాఖాధికారులు శ్రమిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా నిడిగొండ, శ్రీమన్నారాయణపురం, బానాజీపేట, రఘునాథపల్లి, కన్నాయిపల్లి, గబ్బెట గ్రామాల్లో టాంటాం వేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సయ్యద్ ఇజాజ్ అహ్మద్, రమేశ్, లింగాలఘణపురం బీట్ ఆఫీసర్ రమేశ్, సెక్షన్ ఆఫీసర్ శోభారాణితో పాటుగా టైగర్ ట్రాకర్స్ పాల్గొన్నారు.

# ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

## - ఇప్పుడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా
## - ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):**
ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ



పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

## - శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం



**తిరుమల,ఫిబ్రవరి6( వెలుతురు):**
తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శు క్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శు క్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .

# రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం

## శంకుస్థాపన చేసిన మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి6( వెలుతురు):**
29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. జి.కొండూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదలకు వివిధ సంక్షేమ పథకాల నిమిత్తం రూ.429.60 కోట్లు చెల్లించినట్లు వివరించారు. అలాగే అభివృద్ధికి రూ.151.29 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12.94 కోట్ల రూపాయలు అందించామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆపన్నులకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరిక

**సంగారెడ్డి,ఫిబ్రవరి6( వెలుతురు):**
మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్‌ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## - రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com